జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

నిజామాబాద్ | శుక్రవారం 12 జూన్ 2026 | సంపుటి : 16 | సంచిక : 130 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

# వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే



యాప్ పోవాలే.. కేసీఆర్ రావాలే అని రైతులు కోరుకుంటున్నారు..

అధికారం కోసం కాంగ్రెస్‌లో చేరిన పోచారం.. బాన్సువాడలో గులాబీ జెండా ఎగరడం ఖాయం

బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బాజిరెడ్డి గోవర్ధన్

రుద్రూర్‌లో పార్టీ సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశం

# ప్రభుత్వ సంక్షేమాలపై నిర్లక్ష్యం లేకుండా చూడాలి




గామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక 2026-27 రూపకల్పన, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన పూరి గుడిసెల ప్రతిపాదనలు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఇళ్ల నిర్మాణ అంచనాలు, వనమహోత్సవం కార్యక్రమాల ఏర్పాట్లు, ఎన్ఎఫ్‌బీఎస్, చేయూత పథకాల అమలు, వర్షాకాల సన్నద్ధత, ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనల అమలు, లైవ్ ఫేషియల్ రికగ్నిషన్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యం లేకుండా లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలు అందేలా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని సూచించారు.



## గూడెం గ్రామంలో ఘనంగా 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ



## ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం

జిల్లా ఎస్పీ యం .రాజేష్ చంద్ర, చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ




# అక్రమంగా నల్ల మట్టిని తెగ తోడేస్తున్నారు?

నల్లమట్టి కి అనుమతులు ఉన్నట్లా లేనట్లా..?

వ్యవసాయ భూమి పేరిట తరలింపు..?

ప్రభుత్వ అనుమతులు ఎక్కడ వీరికి వర్తించవా..?

కోట్ల రూపాయల విలువ చేసే నల్ల మట్టి

చోద్యం చూస్తున్న అధికారులు..?





# ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం

## జిల్లా ఎస్పీ యం .రాజేష్ చంద్ర, చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ



**కామారెడ్డి ప్రతినిధి జూన్ 11. (ప్రజాజ్యోతి)** ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం (వరల్డ్ డే అగనిస్ట్ చిల్డు లేబర్) సందర్భంగా కామారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో సాధన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన కల్పించే వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.
జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర, చేతుల మీదుగా వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, బాల కార్మిక వ్యవస్థ సమాజ అభివృద్ధికి ఆటంకమని, ప్రతి చిన్నారికి విద్య, రక్షణ మరియు మంచి భవిష్యత్తు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజలు కూడా భాగస్వాములు కావాలని సూచించారు.
ప్రతి సంవత్సరం జూన్ 12న ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించడం ద్వారా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలల హక్కుల పరిరక్షణ మరియు వారికి నాణ్యమైన విద్య అందించాల్సిన అవసరంపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. పిల్లలు దేశ భవిష్యత్తుకు పునాదులు. వారిని పనుల్లో నిమగ్నం చేయడం వల్ల వారి శారీరక, మానసిక మరియు విద్యా అభివృద్ధికి తీవ్ర ఆటంకం కలుగుతుంది. అందువల్ల 14 సంవత్సరాల లోపు పిల్లలను ఏ విధమైన పనుల్లోనూ నియమించరాదని ప్రభుత్వం స్పష్టం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సంబంధిత శాఖలు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ, బాల కార్మికులను గుర్తించి వారికి విద్యా అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాయని పేర్కొన్నారు. ప్రజలు కూడా బాల కార్మికులను పనుల్లో పెట్టుకోకుండా, అలాంటి ఘటనలు గమనించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. "బాల్యం చదువుకోడానికి -- పని చేయడానికి కాదు" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకొని బాలల హక్కుల పరిరక్షణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సాధన సంస్థ జిల్లా కోఆర్డినేటర్ గిరిజ, సీఎస్ఎం మమత, సంధ్యారాణి, విశ్వజ్యోతి తదితరులు పాల్గొన్నారు.
బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరం కలిసికట్టుగా కృషి చేద్దాం -- ప్రతి చిన్నారికి విద్య, రక్షణ మరియు సంతోషకరమైన బాల్యం అందిద్దాం.

# గూడెం గ్రామంలో ఘనంగా 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం అధికారులుగ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరం -- సర్పంచ్ మోతే యాదగిరి గౌడ్



**కామారెడ్డి రూరల్ జూన్ 1 1 ప్రజా జ్యోతి** సర్పంచ్ యాదగిరి గౌడ్ స్పెషల్ ఆఫీసర్ ఏం పి ఓ త్రివేద్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి మండలంలోని గూడెం గ్రామంలో మంగళ వారం గ్రామసభను ఘనంగా నిర్వహించారు. గ్రామ స్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారాలు చూపడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ చేరవేయడం, గ్రామాభివృద్ధికి సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామసభలో గ్రామ ప్రజలు తమ ప్రాంతానికి సంబంధించిన తాగునీటి సమస్యలు, విద్యుత్ సరఫరా, రహదారుల మరమ్మతులు, పారిశుద్ధ్య నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాల ఏర్పాటు, విద్యా మరియు వైద్య సేవల మెరుగుదల తదితర అంశాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను నమోదు చేసి, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఆధారంగా చర్యలు చేపడతామని అధికారులు హామీ ఇచ్చారు.
ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మోతే యాదగిరి గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని అన్నారు. గ్రామ ప్రజల అవసరాలను నేరుగా తెలుసుకుని అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడానికి ఈ కార్యక్రమం మంచి వేదికగా నిలుస్తోందని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి కుటుంబం ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందేలా కృషి చేయాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. స్పెషల్ ఆఫీసర్, ఎంపీఓ త్రివేద్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని పరిష్కరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గుర్తించి వాటి అమలుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని చెప్పారు. ప్రజలు ప్రభుత్వ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి సంగీత గ్రామంలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలను గ్రామ ప్రజలకు వివరించారు. గ్రామంలో జరుగుతున్న పనుల పురోగతిని తెలియజేస్తూ, ప్రజల సూచనలను స్వీకరించి అభివృద్ధి ప్రణాళికలో పొందుపరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, ఏఎన్ఎంలు, పోలీసు శాఖ అధికారులు, విద్యుత్ శాఖ లైన్‌మెన్ రమేష్, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, యువతులు, రైతులు, మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామసభలో విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశుద్ధ్యం, మహిళా సంక్షేమం, పోషకాహారం, పర్యావరణ పరిరక్షణ, విద్యుత్ సేవలు, తాగునీటి సౌకర్యాలు, పేదల సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఆయా శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అందిస్తున్న సేవలను వివరించి ప్రజల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. గ్రామంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయడం, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడం లక్ష్యంగా 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామ ప్రజలు కూడా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ప్రజల నుంచి విశేష స్పందన లభించడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు ప్రజా సమస్యలకు వేగవంతమైన పరిష్కారం లభించే అవకాశం ఉందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# క్యాసంపల్లి తండా సాదాబైనామా భూములకు త్వరగా రిజిస్ట్రేషన్ చేయాలి

## 40 ఏళ్లుగా సాగులో ఉన్న భూముల పత్రాల పరిశీలనకు గ్రామానికి వచ్చిన ఎమ్మార్వో హేమబిందు

## ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని భూములపై పూర్తి హక్కులు కల్పించాలని గ్రామస్తుల విజ్ఞప్తి

**కామారెడ్డి, రూరల్ జూన్ 11 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి మండలంలోని క్యాసంపల్లి తండా గ్రామంలో గత నాలుగు దశాబ్దాలుగా గ్రామ ప్రజలు సాగు చేసుకుంటూ వస్తున్న భూములకు సంబంధించిన సాదాబైనామా దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం గురువారం నిర్వహించబడింది. 2020 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాదాబైనామా క్రమబద్ధీకరణ ప్రక్రియలో భాగంగా గ్రామ ప్రజలు తమ భూములకు సంబంధించి దరఖాస్తులు చేసుకున్నారు. అయితే ఇప్పటివరకు పూర్తి స్థాయి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తికాకపోవడంతో గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కామారెడ్డి ఎమ్మార్వో హేమబిందు క్యాసంపల్లి తండా గ్రామాన్ని సందర్శించి, గ్రామస్తులు సమర్పించిన ధృవపత్రాలు, సాగు ఆధారాలు, పాత రికార్డులు మరియు ఇతర సంబంధిత పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఒక్కో దరఖాస్తుదారుడి వివరాలను పరిశీలిస్తూ భూముల యాజమాన్యానికి సంబంధించిన ఆధారాలను నమోదు చేశారు. గ్రామ ప్రజలు కూడా తమ వద్ద ఉన్న పాత పత్రాలను అధికారులకు అందజేసి భూములపై తమ హక్కులను వివరించారు. గ్రామస్తులు మాట్లాడుతూ, తమ కుటుంబాలు 40 సంవత్సరాలకు పైగా ఈ భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాయని తెలిపారు. తరతరాలుగా వ్యవసాయం చేస్తున్నప్పటికీ పూర్తి స్థాయి హక్కు పత్రాలు లేకపోవడం వల్ల బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాల అమలు, భూ సంబంధిత ఇతర వ్యవహారాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. 2020లో సాదాబైనామా కింద దరఖాస్తు చేసుకున్నప్పటికీ ప్రక్రియ ఆలస్యమవుతుండటంతో రైతులు నిరాశకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామంలోని అనేక కుటుంబాలు దశాబ్దాలుగా సాగు చేస్తున్న భూములకు సంబంధించిన సమస్య చాలా కాలంగా పెండింగ్‌లో ఉందన్నారు. ప్రభుత్వం రైతుల ఇబ్బందులను గుర్తించి సాదాబైనామా దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, అర్హులైన రైతులకు రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేయాలని కోరారు. భూములపై పూర్తి హక్కులు కల్పిస్తే రైతులకు భరోసా కలుగుతుందని అన్నారు. ఎమ్మార్వో హేమబిందు మాట్లాడుతూ, గ్రామ ప్రజలు సమర్పించిన పత్రాలను పూర్తిస్థాయిలో పరిశీలించి ప్రభుత్వ నిబంధనల మేరకు ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు. అర్హత కలిగిన దరఖాస్తుల విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం తదుపరి చర్యలు చేపడతామని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, ఇప్పటికే పత్రాల పరిశీలన పూర్తయినందున ఇక ఆలస్యం చేయకుండా సాదాబైనామా భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. దశాబ్దాలుగా సాగు చేస్తున్న భూములకు చట్టబద్ధమైన హక్కులు కల్పిస్తే తమ కుటుంబాలకు భద్రతతో పాటు వ్యవసాయాభివృద్ధికి కూడా దోహదపడుతుందని తెలిపారు.



ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో హేమబిందు, గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్, జీపీఓ బలరాం గ్రామ పంచాయతీ సెక్రెటరీ నాగరాణి, గ్రామ పాలకవర్గ సభ్యులు, రైతులు, మహిళలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా గ్రామస్తులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం చూపాలని కోరారు. క్యాసంపల్లి తండాలో నిర్వహించిన ఈ పరిశీలన కార్యక్రమం సాదాబైనామా భూముల సమస్య పరిష్కారానికి కీలక ముందడుగుగా నిలుస్తుందని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.

# మానవత్వానికి నిదర్శనం.. కులమతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు -- డా. సీతాలే రమేష్

**బాన్సువాడ ఆర్‌సి, జూన్ 11 (ప్రజా జ్యోతి)** సమాజంలో మానవత్వం ఇంకా సజీవంగా ఉందని నిరూపించే ఘటన బాన్సువాడలో చోటుచేసుకుంది. ఆర్థిక ఇబ్బందులతో తన కుమార్తె వివాహం నిర్వహించలేకపోతున్నానని షేక్ మౌలానా, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డా. సీతాలే రమేష్‌ను కలిసి సహాయం కోరారు. ఈ విషయాన్ని తెలుసుకున్న డా. సీతాలే రమేష్ స్పందిస్తూ, "మతం మనుషులను వేరు చేయదు.. మనసులు కలిపితే అదే మానవత్వం" అని పేర్కొన్నారు.



అనంతరం హిందూ సోదరులు డా. సీతాలే రమేష్, పంచారెడ్డి అనిల్, మర్నెల్లి సంతోష్ పటేల్, సూదం నవీన్, సత్యనారాయణ సార్, శ్రావణ్ , శ్రీనివాస్ (హెగ్డోలి) తదితరులు కలిసి ఒక క్వింటాల్ బియ్యం మరియు రూ.2,000 నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డా. సీతాలే రమేష్ మాట్లాడుతూ, అవసరంలో ఉన్నవారికి చేయూతనివ్వడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. ఈ చిన్న సహాయం ఒక కుటుంబానికి అండగా నిలవడమే కాకుండా, సమాజంలో ఐకమత్యం, సౌభ్రాతృత్వం మరియు పరస్పర గౌరవానికి నిదర్శనంగా నిలుస్తుందని పేర్కొన్నారు. స్థానికులు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ, కులమతాలకు అతీతంగా అందరూ కలిసి సహాయం చేయడం నిజమైన భారతీయ సంస్కృతికి ప్రతీక అని కొనియాడారు

# గూడెం గ్రామంలో వడ్ల కొనుగోళ్లు పూర్తి

రైతులకు ఊరట కలిగించిన కొనుగోలు ప్రక్రియ ముగింపు



**కామారెడ్డి, రూరల్ జూన్ 11 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి మండలంలోని గూడెం గ్రామంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్ల కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది. గ్రామ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం ద్వారా సేకరించి కొనుగోళ్లను ముగించారు. కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మోతే యాదగిరి గౌడ్ మాట్లాడుతూ, రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా వడ్ల కొనుగోళ్లు పూర్తి చేయడం సంతోషకరమన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయడం వల్ల రైతులకు ఆర్థిక భరోసా కలుగుతుందన్నారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని నిబంధనల మేరకు కొనుగోలు చేసి ప్రక్రియను విజయవంతంగా ముగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీ గంగారెడ్డి, గ్రామ ప్రజలు, రైతులు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. కొనుగోలు కేంద్రం ద్వారా ధాన్యాన్ని విక్రయించిన రైతులు ప్రభుత్వానికి, కొనుగోలు కేంద్ర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో వడ్ల కొనుగోళ్లు పూర్తికావడంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

# సిరికొండలో పెట్రోల్ ట్యాంకర్ ను ఢీకొన్న బైకు ఇద్దరికి తీవ్ర గాయాలు




**సిరికొండ ( ప్రజా జ్యోతి )జూన్** 11 సిరికొండ మండల కేంద్రంలోని హెచ్ పి పెట్రోల్ బంక్ సమీపంలో స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సిరికొండ వైపు నుండి కామారెడ్డి వైపు వెళ్తున్న పెట్రోల్ ట్యాంకర్ (టీఎస్ 16 యుబి0943) గడుకోల్ వైపు నుంచి సిరికొండ కు వస్తున్న బైక్ (టిఎస్ 16 ఈ ఎన్ 3245) నంబర్ గల బైకు ట్యాంకర్ ను బలంగా ఢీకొంది ఈ ప్రమాదంలో మండలంలోని తూంపల్లి గ్రామానికి చెందిన అయినాల అశోక్ (40), ఎనుగంటి సాయిలు(55) ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు అంబులెన్స్ కు సమాచారం అందించగా క్షతగ్రాత్రులను హుటాహుటిన కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈ ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# చిన్న మల్లారెడ్డి గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ

- ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ
- గ్రామాభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందింపు
- గ్రామ ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి లక్ష్యాల సాధనకు కృషి
- స్పెషల్ ఆఫీసర్ ఏం పి డి ఓ హేబ్సిబ రాణి
- గ్రామ సర్పంచ్ బీమాయల లక్ష్మీ రాజు



కామారెడ్డి రూరల్ జూన్ 11 ప్రజా జ్యోతి రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల సమర్థ అమలు, గ్రామస్థాయిలో పాలనను మరింత పారదర్శకంగా మరియు ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి మండలంలోని చిన్న మల్లారెడ్డి గ్రామంలో గ్రామసభను ఘనంగా నిర్వహించారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలపై ప్రజలతో ప్రత్యక్షంగా చర్చించి, వారి అభిప్రాయాలు, సూచనలు, సమస్యలను తెలుసుకొని వాటికి పరిష్కార మార్గాలను రూపొందించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించబడింది. గ్రామసభకు హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామంలో ప్రస్తుతం ఉన్న మౌలిక వసతుల పరిస్థితి, అభివృద్ధి అవసరాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు, విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, రహదారులు, మహిళా సంక్షేమం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామ ప్రజలు కూడా తమ ప్రాంతానికి సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బీమాయల లక్ష్మీ రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగానే 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలు, సమస్యలు, అభివృద్ధి సూచనలను నేరుగా తెలుసుకొని కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎంపీడీవో హేబ్సిబ రాణి మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను నమోదు చేసి, ప్రాధాన్యత ఆధారంగా పరిష్కరించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని చెప్పారు. గ్రామస్థులు ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన కలిగి వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామసభలో పాల్గొన్న అధికారులు తమ శాఖల పరిధిలో అమలవుతున్న పథకాల వివరాలను ప్రజలకు తెలియజేశారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉన్న సబ్సిడీ పథకాలు, పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఆరోగ్య శాఖ సిబ్బంది గ్రామ ప్రజలకు ఆరోగ్య పరిరక్షణ, పరిశుభ్రత, పోషకాహారం ప్రాముఖ్యత గురించి వివరించారు. విద్యాశాఖ అధికారులు విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాల మెరుగుదల, ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాల గురించి తెలియజేశారు. గ్రామంలో తాగునీటి సరఫరా మెరుగుదల, అంతర్గత రహదారుల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం, పారిశుద్ధ్య నిర్వహణ, విద్యుత్ సమస్యల పరిష్కారం, పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధి, మహిళా సంఘాల బలోపేతం, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను గ్రామసభ ఆమోదించి సంబంధిత శాఖలకు పంపించాలని నిర్ణయించారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కమ్మరి స్వప్న లక్ష్మీ నారాయణ, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఏఈఓ, గ్రామ పోలీస్ అధికారులు, విద్యుత్ శాఖ లైన్‌మెన్, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు గ్రామ పశువుల డాక్టర్ ఏ డి ఫైర్ స్టేషన్ ఎస్ ఐ ఐ కె పి, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, యువత, గ్రామ పెద్దలు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామ ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, అభివృద్ధి పనులపై సూచనలు చేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని గ్రామానికి అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. గ్రామసభలో ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై తమ సంతృప్తిని వ్యక్తం చేయడంతో పాటు మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. ముఖ్యంగా తాగునీటి సమస్యలు, రహదారుల మరమ్మతులు, విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, విద్యా మరియు వైద్య సేవల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల విశేష స్పందన, అధికారుల చురుకైన భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ విజయవంతంగా ముగిసింది. గ్రామస్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి వేగవంతంగా పరిష్కరించేందుకు, గ్రామాలను సమగ్ర అభివృద్ధి దిశగా నడిపించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమం గ్రామీణ పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని మరింత పెంచి అభివృద్ధికి కొత్త ఊపునిస్తుందని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ సంక్షేమాలపై నిర్లక్ష్యం లేకుండా చూడాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్






కామారెడ్డి ప్రతినిధి జూన్ 11 (ప్రజా జ్యోతి)గామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక 2026-27 రూపకల్పన, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన పూరి గుడిసెల ప్రతిపాదనలు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఇళ్ల నిర్మాణ అంచనాలు, వనమహోత్సవం కార్యక్రమాల ఏర్పాట్లు, ఎన్ఎఫ్‌బీఎస్, చేయూత పథకాల అమలు, వర్షాకాల సన్నద్ధత, ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనల అమలు, లైవ్ ఫేషియల్ రికగ్నిషన్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యం లేకుండా లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలు అందేలా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని, పరిశుభ్రత, పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ప్రణాళిక తయారీపై సమీక్ష జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక జిడిపి 2026-27 తయారీపై విస్తృతంగా చర్చించారు. గ్రామాల అవసరాలు, స్థానిక వనరులు, ప్రజల ప్రాధాన్యతలను పరిగణనలోకి తీసుకుని సమగ్ర ప్రణాళికలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సభల ద్వారా ప్రజల అభిప్రాయాలను సేకరించి, తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, ఆరోగ్యం, పచ్చదనం, ఉపాధి వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీ అభివృద్ధి లక్ష్యాలను స్పష్టంగా నిర్ధారించుకుని, అందుబాటులో ఉన్న నిధులను సమర్థవంతంగా వినియోగించేలా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. అధికారులు గ్రామ స్థాయిలో సమన్వయంతో పనిచేసి, నిర్ణీత గడువులోగా జి పి డి పి ప్రణాళికల తయారీని పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

**ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి..!**

పూరి గుడిసెల ప్రతిపాదనలు

ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన నిరుపేద కుటుంబాలకు గృహాలు మంజూరు చేయడంలో భాగంగా గ్రామాల్లో ఉన్న పూరి గుడిసెలను క్షేత్రస్థాయిలో గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామ సభల ద్వారా పూరి గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలను గుర్తించి, అర్హత ప్రమాణాల మేరకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు.

ప్రతి అర్హత కుటుంబానికి ప్రభుత్వం అందిస్తున్న గృహ సదుపాయం చేరేలా చర్యలు చేపట్టాలని, అర్హులైన ఏ ఒక్కరూ మిగిలిపోకుండా పారదర్శకంగా ప్రక్రియను నిర్వహించాలని తెలిపారు.

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి..!**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద అవసరమైన అంచనాలను త్వరితగతిన సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణ ప్రక్రియలో జాప్యం లేకుండా ప్రతి లబ్ధిదారునికి సకాలంలో సాంకేతిక అనుమతులు, అంచనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

గ్రామ స్థాయిలో క్షేత్ర పరిశీలనలు నిర్వహించి, నిర్మాణ అవసరాలకు అనుగుణంగా అంచనాలను రూపొందించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయడానికి సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి, నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ ఆదేశించారు.

**వనమహోత్సవం అంచనాలు..!**

జిల్లాలో నిర్వహించనున్న వనమహోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అవసరమైన అంచనాలను ముందస్తుగా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మొక్కల నాటడం, సంరక్షణకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించాలని సూచించారు.ఎన్ ఎఫ్ బి ఎస్ జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో ఆర్థిక సహాయం అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి అర్హులకు ప్రయోజనాలు అందించాలని సూచించారు.

చేయూత

**చేయూత పథకం..!**

అమలులో ఎలాంటి జాప్యం లేకుండా అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనాలు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ స్థాయిలో అవగాహన కల్పించి అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకం ప్రయోజనాలు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**వర్షాకాల సన్నద్ధత..!**

వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖలు ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముంపు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచడంతో పాటు తాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ వ్యవస్థల నిర్వహణపై దృష్టి సారించాలని సూచించారు.ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలను గ్రామ పంచాయతీల్లో సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో ఇంటింటి నుంచి చెత్తను ట్రాక్టర్ల ద్వారా ప్రతిరోజూ సేకరించి డంపింగ్ యార్డులకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.

డంపింగ్ యార్డుల నిర్వహణను పకడ్బందీగా చేపట్టి, తడి మరియు పొడి వ్యర్థాలను వేర్వేరుగా నిర్వహించే విధానాన్ని అమలు చేయాలని తెలిపారు. గ్రామాల్లో పరిశుభ్రతను మెరుగుపరచడంతో పాటు ప్రజల్లో వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించాలని, స్వచ్ఛమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పాటుకు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. లైవ్ ఫేషియల్ రికగ్నిషన్ వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించి ప్రభుత్వ సేవల అమలులో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించాలని కలెక్టర్ తెలిపారు. సంబంధిత అధికారులు వ్యవస్థ వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండి నిర్దేశిత మార్గదర్శకాల మేరకు అమలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఇంచార్జి ఎన్ వి. గిరి, పిడి హౌసింగ్ విజయపాల్ రెడ్డి, డీపీఓ మురళి, డి ఆర్ డి ఓ దామోదర్ రెడ్డి, జడ్పీ సీఈఓ చందర్, సంబంధిత శాఖల అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓ లు , ఎంపీవో లు, ఏపీవో లు, పంచాయితీ సెక్రెటరీలు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నుండి టిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు



**కామారెడ్డి ప్రతినిధి జూన్ 11. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కామారెడ్డి,పంచముఖి హనుమాన్ ఆలయ,మాజీ చైర్మన్ గైని శ్రీనివాస్ గౌడ్ బి ఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి తెలంగాణ రక్షణ సేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత,మరియు కామారెడ్డి జిల్లా టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఎదురుగట్ల సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ లో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కవిత, మాట్లాడుతు.. టిఆర్ఎస్ పార్టీ జెండా పండుగను ప్రతి గ్రామాన, మండలాల, జిల్లాలో జెండా గద్దెలు నిర్మించి జెండావిష్కరణ చేయాలని. కవిత గైని శ్రీనివాస్ గౌడ్ కు ఆదేశించారు. టిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కామారెడ్డి నియోజకవర్గంలో కృషి చేయాలని కవిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు రంగు నవీన చారి, సదాశివనగర్ మండల టిఆర్ఎస్ నాయకులు సాయ గౌడ్, సతీష్, సాయి కుమార్ టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# లింగాపూర్‌లో విషాదం

చెరువులో పడి వృద్ధురాలి మృతి

**కామారెడ్డి, రూరల్ జూన్ 11 ప్రజా జ్యోతి** :కామారెడ్డి పట్టణంలోని దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల లింగాపూర్ గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బండారు రాజమణి (88) అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఉండగా గ్రామ శివారులో ఉన్న చెరువు వద్దకు వెళ్లిన సమయంలో ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు ఘటన విషయం కుటుంబ సభ్యులకు తెలియడంతో వారు వెంటనే అక్కడికి చేరుకుని పరిశీలించారు. అనంతరం కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు దేవునిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై దేవునిపల్లి ఎస్సై రంజిత్ మాట్లాడుతూ, వృద్ధురాలు అనారోగ్య కారణాలతో చెరువులో పడి మృతి చెందినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాలు దర్యాప్తులో వెల్లడవుతాయని చెప్పారు. గ్రామంలో జరిగిన ఈ విషాద ఘటన స్థానికులను కలచివేసింది. బండారు రాజమణి మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. గ్రామస్తులు ఆమె మృతికి సంతాపం వ్యక్తం చేశారు.



# హెల్ప్ డెస్క్ ప్రారంభించిన కలెక్టర్




జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్

**కామారెడ్డి ప్రతినిధి జూన్ 11 (ప్రజాజ్యోతి)**ఎస్ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్ 1950 ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ -2026 కార్యక్రమంలో భాగంగా, జిల్లా కలెక్టరేట్‌లోని 25 రూమ్ నెంబర్ లో ఏర్పాటు చేసిన ఎస్ ఐ ఆర్-2026 హెల్ప్ డెస్క్‌ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అదనపు కలెక్టర్ విక్టర్ తో కలసి గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రత్యేక సవరణ కార్యక్రమానికి సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు సులభంగా అందించేందుకు హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఓటరు జాబితాలో పేరు నమోదు, మార్పులు, తొలగింపులు, చిరునామా మార్పు తదితర అంశాలకు సంబంధించిన సందేహాల నివృత్తి కోసం ప్రజలు హెల్ప్ డెస్క్‌ను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే,-2026 ప్రక్రియకు సంబంధించిన సమాచారం కోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1950ను సంప్రదించవచ్చని తెలిపారు. అర్హులైన ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో తమ వివరాలను పరిశీలించుకుని అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎన్నికల సేవలను మరింత చేరువ చేయడం, ఓటరు జాబితాను ఖచ్చితంగా రూపొందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక సవరణ కార్యక్రమం విజయవంతం అయ్యేలా అవసరమైన అన్ని చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి(ఏవో) ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమంగా నల్ల మట్టిని తెగ తోడేస్తున్నారు..?

నల్లమట్టి కి అనుమతులు ఉన్నట్లా లేనట్లా..?

వ్యవసాయ భూమి పేరిట తరలింపు..?

ప్రభుత్వ అనుమతులు ఎక్కడ వీరికి వర్తించవా..?

కోట్ల రూపాయల విలువ చేసే నల్ల మట్టి

చోద్యం చూస్తున్న అధికారులు..?

తీసిన మట్టి పై చర్యలు తీసుకుంటారా లేదా..?

మండలానికి కూతవేటు దూరంలో








కామారెడ్డి ప్రతినిధి జూన్ 11 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రానికి అతి సమీపంలో ఊతవేటు దూరంలో ఓ గ్రామంలోని చెరువులోని నల్ల మట్టి నీ అక్రమంగా కమర్షియల్ పర్పస్ కొరకు కొందరు చెరువుల్లో పగలూ రాత్రి అనే తేడా లేకుండా మరీ తెగ తవ్వేస్తున్నారు.ఇటుక బట్టీల అవసరాలకు ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని ఆసరాగా చేసుకొని కోట్ల విలువ చేసే మట్టిని తోడేస్తున్నారు. ఒకవేళ అనుమతి ఉంటే గోరంత అనుమతికి కొండంత తరలింపు. అనుమతి తీసుకొని, నిత్యం వందల ట్రిప్పుల నల్ల మట్టిని ట్రాక్టర్ల ద్వారా పరిమితికి మించి తరలిస్తున్నారు.

**నల్ల మట్టి కోసం..!**

మండల కేంద్రానికి సుమారు 5 కిలోమీటర్ల కూతవేటు దూరంలో చెరువులో మట్టిని తెగ తోడేస్తున్నారు. నిబంధనలు విస్మరించి తగుతున్న పట్టించుకోని వైనం..?

**ఒకవేళ అనుమతి గోరంత తవ్వేది కొండంత..?**

నిత్యం పెద్ద ఎత్తున ట్రాక్టర్లతో సరఫరా ఉదయం, రాత్రి తేడా లేకుండా. ఇంతవరకు తరలించిన మట్టిపై అధికారులు స్పందిస్తారా లేదా వేచి చూడాల్సిందే? అయితే తవ్విన మట్టిపై చర్యలు ఎలా తీసుకుంటారు. అదేవిధంగా తవ్విన మట్టి ఎక్కడికి వెళ్ళింది దీనిపైన విచారణ చేపడతారా లేదా? చెరువు సమీపంలోని సంబంధిత అనుమతి లేని మట్టికుప్పలపై లేదా డంపు చేసిన మట్టి పై మండల అధికారులు లేదా ఇరిగేషన్ అధికారులు ఎలా చర్యలు తీసుకుంటారు.

**ఇదంతా అక్రమార్కులకు పరిపాటి..?**

మామూలుగా పరిమితి తీసుకున్న.. లేక తీసుకోకపోయినా తరలింపు చర్యలో భాగంగా సీజ్ చేసినా సాధారణ జరిమానాతో మళ్లీ పర్మిషన్?

**ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి..!**

చెరువుల్లో మట్టి తోడేళ్లు పడ్డాయి. పగలూ రాత్రి అనే తేడా లేకుండా మరీ తవ్వేస్తున్నాయి. ఇటుక బట్టీల అవసరాలకు ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని ఆసరాగా చేసుకొని కోట్ల విలువ చేసే మట్టిని తెగ తోడేస్తున్నాయి. ఒక బట్టీ పేరిట అనుమతి తీసుకొని, నిత్యం వందలాది ట్రాక్టర్లు లేదా టిప్పర్రు పరిమితికి మించి తరలించుకుపోతున్నాయి

ఒకవేళ స్వాధీనం చేసుకున్న ఎడల మట్టికి కొంత మొత్తంలో ఫైన్ తీసుకొని మళ్లీ పరిష్మన్ ఇవ్వడం సర్వసాధారణంగా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.?

**ఇంత జరిగినా చర్యలు తీసుకునేనా...?**

వాస్తవానికి నల్ల మట్టి అవసరం ఉన్న కమర్షియల్ వ్యక్తులు తమ సొంత పూచికత్తుతో తాసిల్దార్ కార్యాలయంలో కానీ, లేదా ఇరిగేషన్ కార్యాలయంలో సంబంధిత ధ్రువపత్రాలను జతపరిచి ఎంత మేరకు మట్టి అవసరం ఉందో అంత మట్టిని తీసుకోవడానికి అనుమతులు కోరుతూ దరఖాస్తు చేసుకోవాలి. తదుపరి అధికారులు ఆ యొక్క స్థలాన్ని పర్యవేక్షించి ఈ యొక్క భూమి ఉపరితలం నుండి ప్రభుత్వ అనుమతుల మేరకు ఈ స్థాయిలోతువరకు మట్టిని తీసుకోవచ్చు అని అనుమతి ఇస్తే తదుపరి అవసరమున్న వ్యాపారి లేదా ఇతరులు ఆ యొక్క మట్టిని వాహనాల ద్వారా తీసుకువెళ్లి డంపు చేసుకోవచ్చు అవసరాలకు వాడుకోవచ్చు ఇది ప్రభుత్వం చెప్తున్న నిబంధనలు,

**నిబంధనలు విస్మరిస్తున్నాయి..?**

ప్రభుత్వ అనుమతులు లేకుండా ఆ చెరువులో నల్ల మట్టి ఏమైంది. ఎక్కడికి వెళ్ళింది. ఎలా తరలించారు. ఎందుకోసం తరలించారు. ఆ మట్టి డంపు ఎక్కడ ఉంది. తీసిన మట్టి పై చర్యలు ఎలా తీసుకుంటారు. సీనరేజీ చెల్లించలేదు? ప్రభుత్వాన్నిబంధన మేరకు క్యూబిక్ మీటర్ కు పై ప్రభుత్వానికి ఎంత సీనరేజీ చెల్లించాలి. ఈ యొక్క సంఘటనపై మండల అధికారులే గానీ జిల్లా అధికారులే కానీ స్పందిస్తారా లేదా అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రభుత్వ అనుమతులు లేకుండా నల్లమట్టి తరలించడం చట్టరీత్యా నేరం. చెరువులు, కుంటలు, లేదా వ్యవసాయ భూములలో అనుమతులు లేకుండా మట్టిని తవ్వడం వల్ల పర్యావరణానికి, భూగర్భ జలాలకు నష్టం జరుగుతుంది.నల్ల మట్టిని తరలించాలని భావిస్తే, స్థానిక ప్రభుత్వ నిబంధనలను పాటించాలి.

**వ్యవసాయదారులకు నల్లమట్టి కావాలి..!**

నల్ల మట్టి కావాలనుకునే రైతులు నేరుగా దరఖాస్తు స్థానిక వ్యవసాయ భూమికి అయితే రైతుల పట్టాదార్ పాస్ బుక్ తో తహసీల్దార్ కార్యాలయంలో భూమి వివరాలతో ధరఖాస్తు చేసుకోవాలి. లేదా ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కార్యాలయం అనుమతితో వాళ్లు చూపించిన పరిమితుల అనుగుణంగా వ్యవసాయదారులు ఎలాంటి షరతులు లేకుండా నల్ల మట్టిని తీసుకెళ్లడానికి అభ్యంతరాలు ఉండవు.

**కమర్షియల్ పర్పస్ కొరకు..!**

చెరువు నుండి అక్రమంగా నల్ల మట్టిని తరలిస్తున్న వారు ప్రభుత్వ నిబంధనలకు లోబడి ప్రభుత్వ అనుమతితో ప్రభుత్వానికి టన్నుల వారీగా సీనరేజీ రుసుము చెల్లించాల్సి ఉంటుంది.

**తాసిల్దార్ ను వివరణ కోరగా..!**

ఈ విషయంపై మాకు ఎలాంటి సమాచారం లేదు ఒకవేళ సమాచారం అందితే మా సిబ్బందిని పంపిస్తాం. ఇంతవరకు మా దృష్టికి రాలేదు. క్షేత్రస్థాయిలోకి వెళ్లి మా సిబ్బందితో పరిశీలించి పర్యవేక్షించడం జరుగుతుంది. అదేవిధంగా మట్టిని తరలించిన వారిపై ప్రభుత్వ నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇప్పటివరకు ప్రస్తుతం చెరువులో నుండి వాహనాల ద్వారా కమర్షియల్ పర్పస్ నల్లమట్టి పై ఎవరికి కూడా అనుమతులు లేవు ఇవ్వలేదు. అదేవిధంగా పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రజలు కూడా సహకరించాలి. ముఖ్యంగా అధికారులు పర్మిషన్ మాత్రం పరిమితులకు లోబడి

గుంతలు పడకుండా, పరిమిత లోతు వరకే మట్టిని తవ్వడానికి అధికారులు అనుమతిస్తారు.చాలా ప్రాంతాలలో మట్టి మాఫియా ఎలాంటి అనుమతులు లేకుండా చెరువుల్లో మట్టిని తవ్వి అక్రమంగా తరలిస్తున్నారు. ఈ విషయంపై స్థానికులు, పరిధిలోని ఇరిగేషన్, రెవెన్యూ,లేదా మైనింగ్ అధికారులకు సమాచారం ఇవ్వాలి. బాధ్యతాయుతంగా పర్యావరణాన్ని పరిరక్షించాలి అని వివరణ ఇవ్వడం జరిగింది.

# ప్రజలను, రైతులను ఆదుకునే నాయకుడు కేసీఆర్ -- బాజిరెడ్డి గోవర్ధన్



**రుద్రూర్,జూన్ 11 (ప్రజాజ్యోతి):** ప్రజల సంక్షేమం,రైతుల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేసిన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని బాన్సువాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు.నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమ సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేయడానికి నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు గ్రామ స్థాయి నుంచి విస్తృతంగా సభ్యత్వ నమోదు చేపట్టాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలు,గత ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.సమావేశానికి ముందు రుద్రూర్ చౌరస్తా నుంచి నర్సింహారెడ్డి ఫంక్షన్ హాల్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో పార్టీ శ్రేణులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బీఆర్ఎస్‌కు తమ మద్దతు తెలిపారు.అనంతరం జరిగిన సమావేశం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసి పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వి.జీ. గౌడ్, బీఆర్ఎస్ నాయకులు అగన్న,హన్మంత్ షిందే,గాండ్ల మధు,దౌర్ సాయిలు,బొట్టే గజేందర్, కొత్తపల్లి రవికిరణ్, శేఖర్,పార్వతి ప్రవీణ్,కన్నె ప్రవీణ్, శివతో పాటు కోటగిరి,పోతంగల్, రుద్రూర్ మండలాలకు చెందిన నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బాలసదనం నుండి చిన్నారిని దత్తత

-- కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్



**కామారెడ్డి ప్రతినిధి జూన్ 11 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లాలోని బాలసదనం నుండి ఒక చిన్నారిని అంతర్‌రాష్ట్ర దత్తత ప్రక్రియ ద్వారా కేరళ రాష్ట్రానికి చెందిన దంపతులకు దత్తతగా అప్పగించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో, బాలసదనంలో సంరక్షణ పొందుతున్న చిన్నారి శాంతను కేరళ రాష్ట్రానికి చెందిన దంపతులు సుర్జన్ మరియు వీణీర్హా దత్తత తీసుకున్నారు. దత్తత అనంతరం చిన్నారికి అద్వికా పి.ఎస్. అనే కొత్త పేరు పెట్టారు. చిన్నారి సంక్షేమం, భవిష్యత్ అభివృద్ధి మరియు కుటుంబ వాతావరణంలో పెరిగే అవకాశాన్ని కల్పించే ఉద్దేశంతో చట్టబద్ధమైన అన్ని నిబంధనలను అనుసరించి దత్తత ప్రక్రియ పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.

# వ్యవసాయ సంక్షేమ పథకాలపై అవగాహన

-- ఏఈఓ రాకేష్



**రామారెడ్డి జూన్ 11 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి గిద్దా గ్రామంలో రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా అందుతున్న పథకాలపై అవగాహన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.
ప్రతి రైతు రైతు గుర్తింపు కార్డు చేసుకోవాలని సూచించడం జరిగింది.
అదేవిధంగా వరి పంట కోత అనంతరం వరి కొయ్యలను కాల్చవద్దని సూచించడం జరిగింది. యూరియా యాప్ మీద అవగాహన కల్పించడం జరిగింది. పట్టా పాస్ బుక్కు ఫోన్ నెంబర్ లింక్ లేని రైతులకు లింక్ చేయడం జరిగింది. వానాకాలంలో వేసే సన్న రకం వరి రకాలను తెలియజేయడం జరిగింది. ఎల్ నినో ప్రభావం ఉన్నందువలన స్వల్పకాలిక రకాలను సాగు చేయాలని సూచించడం జరిగింది. అదేవిధంగా ఆరుతడి పంటలను సాగు చేసి రైతుల నష్టపోకుండా ఉండాలని సూచించడం జరిగింది.కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఉప సర్పంచ్ రాజు, కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ ప్రవీణ్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, జీవన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి మృతి




**కామారెడ్డి టౌన్ జూన్ 11 (ప్రజా జ్యోతి)** చెట్టుకు ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య కామారెడ్డి పట్టణంలోని రామారెడ్డి రోడ్డులో చర్చి వెనకాల ఉన్న పొదల్లో ఓ వ్యక్తి చెట్టుకు ఉరివేసుకుని మృతిచెందిన ఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. మృతుడు అంకం క్రాంతి కుమార్ (40)గా గుర్తించారు. కామారెడ్డి పట్టణంలోని ఎమ్మార్ కాలనీ నివాసి.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్రాంతి కుమార్‌కు భార్య లావణ్య, కుమార్తె సంయుక్త, కవల కుమారులు విఘ్నేష్, వినాయక్ ఉన్నారు. కుటుంబ సభ్యులు, స్థానికుల సమాచారం మేరకు మృతుడికి కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులు, అప్పుల బాధతో మానసిక ఆందోళనకు గురైనట్లు తెలిసింది. దీంతో అప్పుల భారాన్ని తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆత్మహత్యకు గల ఖచ్చితమైన కారణాలు పోస్టుమార్టం నివేదిక, విచారణ అనంతరం వెల్లడికానున్నాయని పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో ఎమ్మార్ కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల రోదనలు స్థానికులను కలచివేశాయి.

# బోధన్ మధుమలాంచ జూనియర్ కళాశాలకు సొంత భవన నిర్మించాలి...

విద్యార్థి సంఘ జేఏసీ నాయకులు డిమాండ్.....



**ప్రజా జ్యోతి.బోధన్ జూన్ 11..నిజామాబాద్** జిల్లా బోధన్ పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల పాత భవనంలో కొనసాగుతున్న మధమలాంచ జూనియర్ కళాశాలకు సొంత భవనం నిర్మించాలని బోధన్ విద్యార్థి సంఘ జేఏసీ ఆధ్వర్యంలో బోధన్ ఆర్డీవో విజయకుమారి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన బోధన్ మదమలాంచ జూనియర్ కళాశాలకు సొంత భవనం లేక శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ జూనియర్ కళాశాల పాత భవనంలో కొనసాగుతుందని వెంటనే ప్రత్యేకంగా సొంత భవనం నిర్మించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. పేద విద్యార్థులు చదువుకుంటున్న కళాశాలకు ప్రభుత్వం వెంటనే ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించి నిర్మించాలని కోరారు. అదేవిధంగా బోధన్ లో ఎస్టీ బాలుర కళాశాల హాస్టల్ లేదని వెంటనే సాంక్షన్ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు గౌతమ్, డి. నాగరాజు టి. సంజయ్ శ్రీకాంత్, రాజన్న లు పాల్గొన్నారు.

# బిజెపి పై మండిపడ్డ మాజీ మేయర్ ధర్మపురి సంజయ్.



**నిజామాబాద్ ప్రజాజ్యోతి జూన్ 11** మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లోకాంగ్రెస్ పార్టీ నుండి రాజ్యసభ సభ్యురాలుగా నామినేషన్ వేసిన మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించడంపై నిజామాబాద్ జిల్లా మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ బిజెపి పై మండిపడ్డాడు. సంబంధం లేని కేసులు ఎరగా చూపి ఆమె యొక్క నామినేషన్లు తిరస్కరించడం పై తీవ్రంగా మండిపడ్డాడు. విద్యావేత్త అయినటువంటి ఆమె రాజకీయ జీవితంలో ఎటువంటి కరప్షన్ లేకుండా గాంధీయవాదిగా ప్రజలకు సేవ చేస్తూ తన రాజకీయ జీవితాన్ని ఎటువంటి మచ్చ లేకుండా రాజకీయాల్లో ముందుకు వెళుతున్న మీనాక్షి నటరాజన్ ను కావాలని మోడీ ప్రభుత్వం ఒక కేసును ఎరగా చూపి ఆమె యొక్క నామినేషన్ తిరస్కరించడం సిగ్గుచేటని ఆయన అన్నారు దీనిపై సత్వరం ఎలక్షన్ కమిషనర్ గారు చొరవ తీసుకొని ఆమెకు న్యాయం చేయాలని ధర్మపురి సంజయ్ అన్నారు.

# క్రెడిట్ కార్డులు వాడేవారికి కొత్త రూల్స్..

## జూన్ 15 నుంచే అమల్లోకి..

ఆర్థిక అవసరాల కోసం ప్రస్తుత పరిస్థితుల్లో చాలామంది క్రెడిట్ కార్డులను ఉపయోగిస్తున్నారు. ఉద్యోగాలు, వ్యాపారులు చేసేవారిలో ఎక్కువ శాతం మంది వాడుతుండగా.. ఇక సామాన్య వ్యక్తులు కూడా విరివిగా వినియోగిస్తున్నారు. గతంలో పోలిస్తే ఇటీవల కాలంలో దేశంలో క్రెడిట్ కార్డుల వినియోగం భారీగా పెరిగిపోయినట్లు గణాంకాలు చెబుతున్నాయి. వినియోగం పెరుగుతున్న క్రమంలో క్రెడిట్ కార్డులు జారీ చేసే సంస్థలు పలు బెనిఫిట్స్‌ను తగ్గిస్తున్నాయి. ఉచిత ఎయిర్ పోర్ట్ లాంజ్ సౌకర్యం, రివార్డ్ పాయింట్లలో కొత, డిస్కౌంట్స్ తొలగింపు వంటి వాటిల్లో మార్పులు చేస్తున్నాయి. ఈ క్రమంలో తాజాగా మరో బ్యాంక్ క్రెడిట్ కార్డుల విషయంలో కీలక మార్పులు చేసింది. ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ ఇండస్ ఇండ్ బ్యాంక్ క్రెడిట్ కార్డు నిబంధనల్లో మార్పులు చేసింది. రవాణా ఛార్జీలు, ఇంధన లావాదేవీలు, అంతర్జాతీయ ఖర్చుల వంటి ఛార్జీలలో మార్పులతో పాటు వడ్డీ లెక్కింపులో రూల్స్ మార్చింది. ప్రతీ స్టేట్‌మెంట్ సైకిల్‌లో రూ.40 వేలు దాటిన రవాణా ఖర్చులపై 1 శాతం ఛార్జీతో పాటు జీఎస్టీ విధించనుంది. అయితే విమాన ప్రయాణాలకు ఈ నిబంధన వర్తించదు. అలాగే పెట్రోల్, డీజిల్ వంటి ఇంధన కొనుగోళ్లపై విధించే ఛార్జీలలో సవరణలు చేసింది. ప్రస్తుతం రూ.50 వేలు పైబడి లిమిట్ దాటితే ఇంధన కొనుగోళ్లకు ఛార్జీలు వసూలు చేస్తుండగా.. ఇప్పుడు రూ.30 వేలకు తగ్గించనుంది. ఇక నుంచి రూ.30 వేలు దాటితే 1 శాతం ఛార్జీతో పాటు జీఎస్టీ ఉంటుంది.

**ఛార్జీలు పెంపు**

ఇక అంతర్జాతీయ ఖర్చులపై విధించే బ్యాంక్ డైనమిక్ కరెన్సీ కన్వర్షన్ ఛార్జీలను కూడా సవరించింది. ఇప్పటినుంచి ఈ లాదాదేవీలకు 2 శాతం ఛార్జీలు వసూలు చేయనున్నారు. ఇక క్రెడిట్ కార్డులకు సంబంధించి వడ్డీ లెక్కింపు విషయంలో కూడా మార్పులు చేసింది. ఇక నుంచి పాక్షిక చెల్లింపులు చేస్తూ గడువు తేదీన లేదా అంతకంటే ముందు చెల్లించిన పక్షంలో చెల్లింపు డేట్ నుంచి మునుపటి స్టేట్ మెంట్ ముగింపు బ్యాలెన్స్ పై వడ్డీ జమ అవుతుంది. ఈ వడ్డీని రాబోయే స్టేట్ మెంట్‌లో యాడ్ చేస్తారు. రాబోయే స్టేట్‌మెంట్‌లో పూర్తిగా చెల్లిస్తేనే వడ్డీ రహిత కాలం ప్రయోజనం పొందే అవకాశముంటుంది. బ్యాంక్ వెబ్ సైట్లోకి వెళ్లి సవరించిన నిబంధనలు గమనించాలని ఇండస్‌ఇండ్ బ్యాంక్ తెలిపింది. ఈ మేరకు కస్టమర్లకు సూచనలు చేసింది. మరో మూడు రోజుల్లో ఈ కొత్త నిబంధనలు

# పోచారంలో ఘనంగా బోనాల పండుగా





**నాగిరెడ్డిపేట్, జూన్11(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం గ్రామంలో గురువారం గ్రామా దేవతలకు బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోనూ గ్రామా దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని పుర వీధుల గుండా డప్పు వాయిద్యాలతో అందంగా అలంకరించిన ఇంటికో బోనాలతో ఊరేగింపుగా వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. పోతురాజు వేషధారణతో యువకులు డ్యాన్సులు, నృత్యాలతో పెద్ద ఊరేగింపు జరిపారు.ఈ సందర్భంగా వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని,గ్రామస్తులు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ ప్రతి ఏడాది పండుగ నిర్వహిస్తామని గ్రామపెద్దలు తెలిపారు.

# విద్యార్థులకు సకాలంలో బుక్స్, యూనిఫార్మ్స్ అందించాలి: ఎంఈఓ కు టీజీవీపీ (ɾ+ వూ) వినతి...



**ప్రజా జ్యోతి బోధన్ జూన్ 11..నిజాంబాద్** జిల్లా బోధన పట్టణంలోని విద్యార్థులకు కేవలం 4 రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో, విద్యార్థులకు పూర్తి స్థాయిలో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ , మరియు బ్యాగులు అందించాలని కోరుతూ తెలంగాణ విద్యార్థి పరిషత్ (ɾ+వూ) బోధన్ డివిజన్ అధ్యక్షులు మీసాలే నాగేష్ ఆధ్వర్యంలో గురువారం ఎంఈఓ గారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టీజీవిపి బోధన్ డివిజన్ అధ్యక్షులు మీసాలే నాగేష్ మాట్లాడుతూ..ఇంకో 4 రోజుల్లో స్కూళ్లు ప్రారంభం కానున్నాయి పాఠశాలలు తెరిచే నాటికి పేద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మొదటి రోజే బుక్స్, యూనిఫార్మ్స్, బ్యాగులు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎంఈఓ గారి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజివిపి బోధన్ డివిజన్ కార్యదర్శి నిఖిల్ , టీజివిపి పట్టణ కార్యదర్శి వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యాధికారులతో డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ.విద్య సమావేశం...



**ప్రజా జ్యోతి.బోధన్ జూన్ 11 :** నిజామాబాద్ జిల్లా బోధన్ ప్రభుత్వ హాస్పిటల్లో డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా.విద్య ఆధ్వర్యంలో బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పీహెచ్సి, యూపీహెచ్సి, సిహెచ్సి, వైద్యాధికారులు, పర్యవేక్షక సిబ్బందితో గురువారం పట్టణంలోని బస్తీ దవాఖానలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. విద్య మాట్లాడుతూ, సీజనల్ వ్యాధుల నివారణపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అలాగే మాతా-శిశు ఆరోగ్య కార్యక్రమాల కింద గర్భిణులకు అవసరమైన అన్ని సేవలను వంద శాతం అందించాలన్నారు. గ్రామాల వారీగా మధుమేహం, రక్తపోటు తదితర దీర్ఘకాలిక వ్యాధులు కేసులను మ్యాపింగ్ చేసి, వారికి క్రమం తప్పకుండా మందులు, వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి ప్రసవ కేసును వైద్యాధికారులు వ్యక్తిగతంగా పర్యవేక్షించి, తల్లి-శిశువులకు అవసరమైన సేవలు అందించాలన్నారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం లేదా అలసత్వం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# తల్లి ముగ్గురు పిల్లలు మిస్సింగ్ కేసు నమోదు







**కామారెడ్డి టౌన్ జూన్ 11 (ప్రజా జ్యోతి)** యాడారం భాను ప్రకాష్ అను అతను కామారెడ్డి పోలీస్ స్టేషన్ కు గురువారం తన భార్య ముగ్గురు పిల్లలు మిస్ అయ్యారని ఫిర్యాదు చేయడం జరిగింది. వివరాల్లోకి వెళితే బాధితుడి తన భార్య లయ అలియాస్ శ్యామల (31) కూతురు బిందు (17)మరొక కూతురు దివీజా (08) కొడుకు శివ (13 ) బుధవారం కామారెడ్డి పట్టణంలో షాపింగ్ నిమిత్తం వచ్చి మధ్యాహ్నం సమయంలో 12 గంటలకు తన బావమరిది వాళ్ళ ఇంటికి వెళ్లి లంచ్ చేసిన తర్వాత సాయంత్రం నాలుగు గంటలకు ఇంటికి వెళుతున్నామని చెప్పి ఆటో లో వెళ్లడం జరిగినది. రాత్రి 8 గంటల వరకు బస్సు కు ఇంటికి వస్తా అని చెప్పినది కానీ ఇంటికి వెళ్లలేదు తన భార్య మరియు ముగ్గురు పిల్లలు మిస్ అయ్యారు. అని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము. అని పోలీసు సిబ్బంది తెలిపారు.

# రెండు గ్రామాలకు అనువైన ప్రభుత్వ స్థలాన్ని గుర్తించాలి

-డీపీవో మురళి



**నాగిరెడ్డిపేట్,జూన్11(ప్రజాజ్యోతి);** నాగిరెడ్డిపేట్ మండలంలోని బెజ్జం చెరువు తండా గ్రామా పంచాయితీ భవన నిర్మాణం కొరకు రెండు గ్రామాలకు అనువైన ప్రభుత్వ స్థలాన్ని గుర్తించాలని జిల్లా పంచాయితీ అధికారి మురళి అధికారులను ఆదేశించారు. గురువారం బెజగం చెరువు తాండ గ్రామాన్ని సందర్శించి పరిశీలించారు.గతంలో బెజగంచెరువు తండా గ్రామా పంచాయతీ నిర్మాణ విషయంలో ఇరు గ్రామాల ప్రజల మధ్య వాగ్వాదం చోటుచేసుకోవడంతో రెండు తండాల ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.

అలాగే పంచాయతీ భవన నిర్మాణం కొరకు రెండు తండాలలో గతంలో గుర్తించిన స్థలాలను పరిశీలించారు. రెండు గ్రామాలకు అనువైన ప్రభుత్వ స్థలాలను గుర్తించి వాటి వివరాలను అందించాలని ఆర్డిఓ ప్రభాకర్ కు సూచించారు. అనంతరం మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం నూతన గ్రామపంచాయతీ నిర్మాణం కోసం నిధులు మంజూరు అయ్యాయి. రెండు గిరిజన తండాలకు చెందిన తండావాసులు తమ తమ తండాలలో గ్రామపంచాయతీ భవనం నిర్మించాలంటూ.. ఒకరిపై ఒకరు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు రెండు తండాలను సందర్శించి పరిశీలించామని ఈ నివేదికను కలెక్టర్ కు సమర్పించనున్నట్లు డీపీవో తెలిపారు. డీపీవో వెంట తహసీల్దార్ బిక్షపతి,ఎంపిఓ ప్రభాకర్,గ్రామా సర్పంచ్ భాస్కర్, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్థులు ఉన్నారు,

# ఆకస్మిక తనిఖీ చేసిన జె సి



**బీబీపేట్ ప్రజా జ్యోతి** జూన్ 11 బీబీపేట మండలంలోని మార్కాపూర్ గ్రామంలో గురువారం రోజున వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ విక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దాన్యం కొనుగోలు, తరలింపు ప్రక్రియను వేగానంతం చేసి తొందరగా పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరుగకుండా చెర్యలు తీసుకోవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఐ కే పి అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# TFS పేరుపై వందల అభ్యంతరాలు

## అదే పేరుతో మరో రెండు పార్టీలు కూడా - కవితకు షాక్ తప్పదా?




**హైదరాబాద్ :** తెలంగాణ సెంటిమెంట్‌ను తిరిగి రగిల్చి, రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేయాలని తెలంగాణ రక్షణ సేన పేరుతో సరికొత్త ప్రయాణాన్ని ప్రారంభించిన కల్వకుంట్ల కవితకు ప్రారంభంలోనే ఊహించని చట్టపరమైన చిక్కులు ఎదురవుతున్నాయి. బీఆర్ఎస్ నుంచి బహిష్కరణకు గురైన తర్వాత సొంతంగా రాజకీయ అస్తిత్వం కోసం కవిత ఈ కొత్త పార్టీని ప్రకటించారు. అయితే, భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రజాభిప్రాయం, అభ్యంతరాల కోసం పత్రికా ప్రకటన జారీ చేసిన తరుణంలో.. ఆమె ఎంచుకున్న ఀఖీూ అనే సంక్షిప్త నామంపై ఈసీకి ఏకంగా 600 నుండి 700 వరకు భారీ సంఖ్యలో అభ్యంతరాలు రావడం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ వివాదాన్ని మరింత క్లిష్టంగా మారుస్తూ.. కవిత కంటే ముందే మహారాష్ట్రలోని సోలాపూర్‌కు చెందిన తెలంగాణ రాష్ట్రసామాజిక సేన అనే మరో ప్రాంతీయ పార్టీ కూడా ఇదే ఀఖీూ అనే సంక్షిప్త నామంతో గుర్తింపు కోసం కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. కవిత నేతృత్వంలోని టీఆర్ఎస్ మే మొదటి వారంలో పత్రికా ప్రకటనలు ఇవ్వగా.. సోలాపూర్ ఆధారిత పార్టీ అంతకంటే ముందే ఏప్రిల్ చివరి వారంలోనే జాతీయ దినపత్రికలలో నోటిఫికేషన్ ఇచ్చింది. వీటికి తోడు, ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం పరిధిలో తెలంగాణ రక్షణ సమితి డెమోక్రటిక్ , 'తెలంగాణ రాజ్య సమితి అనే రెండు చిన్న పార్టీలు నమోదై ఉండటం కవిత వ్యూహాలకు పెద్ద బ్రేక్‌గా మారింది. మరోవైపు, ఈ వ్యవహారంలో భారత్ రాష్ట్ర సమితి కూడా అధికారికంగా రంగంలోకి దిగి ఈసీకి లిఖితపూర్వక ఫిర్యాదు చేసింది. గతంలో కేసీఆర్ నాయకత్వంలో 14 ఏళ్ల పాటు ఉవ్వెత్తున సాగిన ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి తెలంగాణ రాష్ట్ర సమితి పేరే బ్రాండ్ అంబాసిడర్‌గా నిలిచింది. ఈ పేరు ప్రజల మనస్సుల్లో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ఓటర్లలో ఇప్పటికీ బలంగా నాటుకుపోయి ఉందని బీఆర్ఎస్ నేతలు గుర్తు చేస్తున్నారు. కేవలం మూడేళ్ల క్రితమే తాము జాతీయ రాజకీయాల కోసం టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చినప్పటికీ.. ఇప్పుడు హఠాత్తుగా అదే పేరును వేరే కొత్త శక్తులకు కేటాయిస్తే భవిష్యత్తు ఎన్నికల్లో ఓటర్లు తీవ్రంగా గందరగోళానికి గురయ్యే ప్రమాదం ఉందని, తద్వారా తమ పొలిటికల్ మైలేజ్ దెబ్బతింటుందని గులాబీ దళం గట్టిగా వాదిస్తోంది. ఈసీ నిబంధనల ప్రకారం కూడా రిజిస్టర్డ్ పార్టీల పేర్లను పోలిన గుర్తులను, పేర్లను కొత్త పార్టీలకు ఇవ్వకూడదనే నిబంధనను వారు గుర్తు చేస్తున్నారు. ఇప్పుడు కేంద్ర ఎన్నికల సంఘం తీసుకోబోయే నిర్ణయం కవిత రాజకీయ భవిష్యత్తును శాసించనుంది. సాధారణంగా ఒకే రకమైన ఉచ్చారణ , ఒకే విధమైన అక్షరాలు ఉండి, ఓటర్లను అయోమయానికి గురిచేసేలా ఉంటే ఈసీ ఆ పేర్లను నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తుంది. ఒకవేళ ఈసీ గనుక ఈ 700కు పైగా వచ్చిన అభ్యంతరాలను, ముఖ్యంగా బీఆర్ఎస్ వాదనను పరిగణనలోకి తీసుకుని ఀఖీూ అనే అబ్రివియేషన్‌ను తిరస్కరిస్తే.. కవిత మళ్లీ మొదటికొచ్చి తన పార్టీ పేరును, లోగోను పూర్తిగా మార్చుకోవాల్సి వస్తుంది. ప్రస్తుతం బంజారాహిల్స్ లోని పార్టీ కార్యాలయం వేదికగా కవిత టీఆర్ఎస్ ఈజ్ బ్యాక్ అంటూ క్యాడర్‌లో జోష్ నింపేందుకు, రాష్ట్రవ్యాప్త జెండా పండుగలకు సిద్ధమవుతున్న తరుణంలో ఈ అభ్యంతరాల పర్వం ఆమెకు పెద్ద రాజకీయ అగ్నిపరీక్షగా మారింది.

# అనుమానమే పెనుభూతమై... కాల్చి చంపాడు




**హైదరాబాద్ :** భార్య ప్రవర్తనపై అనుమానం పెంచుకున్న ఓ భర్త దారుణానికి పాల్పడ్డాడు. అత్యంత కిరాతకంగా ఆమె తలపై తుపాకీతో కాల్చి చంపాడు. ఈ హత్యకు అతడు దాదాపు 8 నెలల కిందటే ప్లాన్ చేశాడు. అందుకోసం ఈ ఏడాది జనవరిలో బిహార్ నుంచి ప్రత్యేకంగా తుపాకీని కూడా తెప్పించుకున్నాడు. కాల్పులు జరిపి హత్య చేయడానికి గన్ ఫైరింగ్ ప్రాక్టీస్ కూడా చేశాడు. చివరకు బుధవారం తెల్లవారుజామున భార్యపై కాల్పులు జరిపి హత్యచేసి అక్కడి నుంచి పరారయ్యాడు. మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ దారుణం చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం... మల్కాజిగిరి మారుతీనగర్‌కు చెందిన దామెర అరుణ్‌కుమార్(49) రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. ఆయనకు 2002లో స్వర్ణలత అనే మహిళతో వివాహమైంది. అయితే 2017లో జరిగిన ఒక ప్రమాదంలో కుమార్తె చనిపోవడం, అంతకుముందే భార్య క్యాన్సర్ బారిన పడటంతో అరుణ్‌కుమార్ తన భార్య సోదరి అయిన నిషారాణి(38)కి దగ్గరయ్యాడు. ఆమెను హోటల్లో ఉంచి తరచుగా వెళ్లి కలుస్తుండేవాడు. ఈ విషయం తెలిసి భార్య స్వర్ణలత భర్తను వదిలేసి ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఈ క్రమంలో 2022లో నిషారాణిని యాదగిరిగుట్టలో రెండో వివాహం చేసుకున్నాడు. కొన్నాళ్ల పాటు వీరి కాపురం బాగానే సాగినప్పటికీ, ఆ తర్వాత నిషారాణిపై అరుణ్‌కుమార్‌కు అనుమానం మొదలైంది. ఆమె ఎప్పుడూ తన బంధువులతో ఫోన్ మాట్లాడుతోందని అనుమానం పెంచుకుని, శారీరకంగా వేధించాడు. భర్త వేధింపులు తట్టుకోలేక ఆమె పుట్టింటికి వెళ్లిపోయింది. ఎలాగైనా నిషారాణిని హత్య చేయాలని రియల్టర్ అరుణ్‌కుమార్ భావించాడు.. 2025 నవంబరులో తన ఫ్రెండ్ మహమ్మద్ అబ్బు సహాయంతో మీర్ ముజమ్మిల్, సల్మాన్ అనే వ్యక్తులను సంప్రదించాడు. వారి ద్వారా ఈ ఏడాది జనవరిలో బిహార్ నుంచి ఒక తుపాకీని తెప్పించుకున్నాడు. హైదరాబాద్ శివార్లలో ఆ తుపాకీతో కాల్పులు కూడా ప్రాక్టీస్ చేశాడు. అయితే, మార్చి రెండోవారంలో అంబర్‌పేటలో జరిగిన వాహన తనిఖీల్లో తుపాకీతో సహా పోలీసులకు చిక్కడంతో జైలుకు వెళ్లాడు. భర్త జైలు పాలు కావడంతో నిషారాణి తిరిగి తన పుట్టింటికి వెళ్ళిపోయింది. జైలుకు వెళ్లిన నెల రోజులకే బెయిల్‌పై బయటకు వచ్చిన అరుణ్‌కుమార్ రెండో భార్యను హత్య చేయాలని ప్లాన్ మొదలుపెట్టాడు. మళ్లీ బిహార్ నుంచి మరో తుపాకీని తెప్పించాడు. ఆ తర్వాత పెద్ద మనుషులతో మాట్లాడి, బంధువులను ఒప్పించి నిషారాణిని తిరిగి ఇంటికి తీసుకొచ్చాడు. బుధవారం (జూన్ 10న) తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో భార్యాభర్తల మధ్య మరోసారి గొడవ జరిగింది. ఈ క్రమంలో ఆవేశానికి లోనైన అరుణ్‌కుమార్, తను దాచిన తుపాకీ తీసి నిషారాణి తలపై 3 రౌండ్లు కాల్పులు జరపగా.. ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. పక్కన గదిలో ఉంటున్న అరుణ్‌కుమార్ తల్లి కాల్పుల శబ్దాలు విని బయటకు వచ్చి చూశారు. జరిగిన దారుణంపై పోలీసులకు సమాచారం అందించారు.

# వివో బిల్డింగ్స్ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి

ఉపాధి కూలీలకు పెద్ద ఎత్తున పనులు కల్పించాలి..
నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీంపై గ్రామ గ్రామాన అవగాహన కల్పించండి..
జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా




**కరీంనగర్ :** జిల్లాలో వివో బిల్డింగుల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టడంతో పాటు ఉపాధి హామీ కూలీలకు పెద్ద ఎత్తున పనులు కల్పించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం రాత్రి కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఉపాధి హామీ పనులు, వివో బిల్డింగుల నిర్మాణం, నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం అమలు, కిశోర బాలికల సంఘాల ఏర్పాటు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంకుల స్థాపన తదితర అంశాలపై ఎంపీడీవోలు, జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వివో బిల్డింగుల నిర్మాణ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో వేగవంతంగా అమలు చేయాలని సూచించారు. నిర్మాణ పనులు నిర్దేశిత గడువులో పూర్తి అయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న పెట్రోల్ బంకుల స్థాపనకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని, మహిళల ఆర్థిక స్వావలంబనకు దోహదపడే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద మరిన్ని పనులను గుర్తించి గ్రామీణ కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, పూర్తయిన ఇళ్లకు వెంటనే ప్రొసీడింగ్స్ అందించాలని, కొత్తగా మంజూరైన ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం గురించి గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించి అర్హులైన కుటుంబాలు పథకం ప్రయోజనాలు పొందేలా చూడాలని తెలిపారు. సమీక్షకు వచ్చిన అన్ని అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన కలెక్టర్, లక్ష్యాల సాధనకు శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, ఇన్‌చార్జి జెడ్పీ సీఈవో పవన్ కుమార్, డీఆర్‌డీఓ గీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు

## రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు: మంత్రి పొంగులేటి

**హైదరాబాద్ :** రాష్ట్రంలోని అన్ని ఆర్డీవో, తహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలను నిర్మించనున్నట్లు తెలంగాణ రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ఈరోజు అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజలకు గౌరవప్రదమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తొలి దశలో భాగంగా 125 తహసీల్దార్, 11 ఆర్డీవో కార్యాలయాలకు ఒకే నమూనాలో కొత్త భవనాలను నిర్మించనున్నట్లు మంత్రి వెల్లడించారు. అద్దె ఇళ్లలో, శిథిలావస్థలో ఉన్న కార్యాలయాల సమస్యకు దీని ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు తుది డిజైన్లను ఖరారు చేస్తామని తెలిపారు. భవన నిర్మాణాల కోసం స్థలాల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు, ఓఆర్ఆర్ పరిధిలోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి ఆధునిక సమీకృత భవనాలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే గచ్చిబౌలి, మేడ్చల్, పటాన్‌చెరు, కోహెడలలో నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. గత ప్రభుత్వం ప్రణాళిక లేకుండా మండలాల పునర్విభజన చేసిందని విమర్శించిన మంత్రి, తాము కొత్త మండలాలకు అవసరమైన పోస్టులను భర్తీ చేసి పరిపాలనను బలోపేతం చేశామని వివరించారు. అలాగే, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం స్థలాల గుర్తింపు ప్రక్రియను ముమ్మరం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## పోలీస్ కమిషనరేట్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో నూతన పరికరాలను ప్రారంభించిన: సీపీ గౌష్ ఆలం

**కరీంనగర్ :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో నూతనంగా ఏర్పాటు చేసిన అధునాతన సాంకేతిక పరికరాలను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం గురువారం రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.? కమిషనరేట్ వాహనాల నిర్వహణను మరింత సులభతరం చేసేందుకు గాను రూపొందించిన 'టూ పోస్ట్ హైడ్రాలిక్ లిఫ్ట్' మరియు 3 హెచ్.పి కంప్రెషర్‌తో కూడిన టైర్ చేంజర్ టూల్'లను సీపీ పరిశీలించి,వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు.?ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ?మోటార్ ట్రాన్స్‌పోర్ట్ గ్యారేజ్ నందు ఈ నూతన పరికరాలు ఎంతగానో ఉపయోగపడతాయి. ముఖ్యంగా ఇక్కడ పనిచేసే మెకానిక్‌లకు వాహనాల రిపేర్ పనులు సులభతరం అవుతాయి. ఈ హైడ్రాలిక్ లిఫ్ట్ ద్వారా వాహనాన్ని సులభంగా పైకి లేపి, కింది భాగంలో ఉండే ఎలాంటి మరమ్మత్తులనైనా ఎంతో సురక్షితంగా, వేగంగా చేసుకునే వీలుంటుంది. అలాగే 3 హెచ్.పి కంప్రెషర్ టైర్ చేంజర్ టూల్ ద్వారా వాహనాల టైర్ల మార్పిడి ప్రక్రియ మరింత సులభం కానుందన్నారు.?సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం వల్ల సమయం ఆదా అవ్వడమే కాకుండా, పోలీస్ వాహనాలు ఎల్లప్పుడూ కండిషన్‌లో ఉండి శాంతిభద్రతల పరిరక్షణకు త్వరితగతిన అందుబాటులో ఉంటాయని సీపీ పేర్కొన్నారు. గ్యారేజ్ నిర్వహణను, వాహనాల భద్రతను నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.?ఈ కార్యక్రమంలో ఆర్మడ్ రిజర్వ్ విభాగానికి ఏసీపీ ప్రతాప్, ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మేడ కిరణ్ కుమార్, రజినీకాంత్, శ్రీధర్ రెడ్డి కమిషనరేట్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగానికి చెందిన అధికారులు, మెకానిక్‌లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఎస్ఎల్బీసీ కాలువ పనులను పరిశీలించిన మంత్రి కొమటిరెడ్డి

**నల్గొండ :** నల్లగొండ మండలం గుండ్లపల్లి గ్రామ సమీపంలో కొనసాగుతున్న ఎస్ఎల్బీసీ (ూఒఃఅ) కాలువ లైనింగ్ పనులను ఈరోజు క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల పురోగతిని మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా పనులను పూర్తి నాణ్యతా ప్రమాణాలతో, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కాలువ ఆధునీకరణ ద్వారా సాగునీటి పంపిణీ మరింత సమర్థవంతంగా జరిగి, మన రైతు సోదరులకు అధిక ప్రయోజనం చేకూరుతుంది. వ్యవసాయ రంగాభివృద్ధి, నీటి వనరుల సమర్థ వినియోగమే ధ్యేయంగా మా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఈ ప్రాజెక్టు పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## పారదర్శక దర్యాప్తుతో నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలి.:

జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే



**రాజన్న సిరిసిల్ల :** వేములవాడ సబ్-డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తులో ఉన్న కేసుల పురోగతి, నాన్-బెయిలబుల్ వారెంట్ల అమలు, పోలీసు సిబ్బంది పనితీరు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ .....జిల్లాలో నమోదయ్యే ప్రతి కేసులో పారదర్శకంగా, నిష్పాక్షికంగా దర్యాప్తు నిర్వహించి నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న పాత కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను గుర్తించి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల్లో అవసరమైతే న్యాయ సలహాలు తీసుకుని దర్యాప్తును వేగవంతం చేయాలని పేర్కొన్నారు. పెండింగ్ నాన్-బెయిలబుల్ వారెంట్ల అమలుపై ప్రతిరోజూ పర్యవేక్షణ నిర్వహించి, నిందితుల అరెస్టులో నిర్లక్ష్యానికి తావివ్వవద్దని స్పష్టం చేశారు. పోలీసుల ప్రవర్తనే శాఖ ప్రతిష్ఠను నిర్ణయిస్తుందని, విధుల నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రతి సీఐ , ఎస్.ఐ తమ పరిధిలో స్థానిక ఇంటెలిజెన్స్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి ముందస్తు సమాచార సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ పోలీసు శాఖపై విశ్వాసాన్ని పెంపొందించేలా పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిఎస్పీ లు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు , సి.ఐ లు వీరప్రసాద్, శ్రీనివాస్, మధుకర్, ఎస్.ఐ లు కిరణ్ కుమార్,రమాకాంత్, రమేష్, రామ్మోహన్, ప్రేమనందం, మోతిరాం, సిబ్బంది పాల్గొన్నారు

## ఇంటర్ ఫలితాలలో ఆదర్శ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**రాజన్న సిరిసిల్ల :** ఇల్లంతకుంట మండల రహీంఖాన్ పేట్ ఆదర్శ కళాశాలలో ఇంటర్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు గురువారం రోజు విడుదలైన అడ్వాన్స్ సప్లీమెంటరీ మరియు ఇంప్రూమెంట్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ప్రథమ సంవత్సరంలో 89% మరియు ద్వితీయ సంవత్సరంలో 98% ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ గంగాధర్ తెలిపారు. ఫెయిల్ అయిన విద్యార్థులకు వేసవిలో ప్రత్యేక తరగతులు నిర్వహించి ఈ ఘనత సాధించేలా కృషి చేసిన కాలేజీ లెక్చరర్ లకు అభినందనలు తెలిపారు

# సాగుకు సన్నద్ధం నైరుతి రాకతో

# పలకరించిన తొలకరి

**వికారాబాద్ :** నైరుతి రుతుపవనాల రాకతో వికారాబాద్ జిల్లాలో తొలకరి వర్షం పలుకరించింది. గత నాలుగైదు రోజులుగా పలు మండలాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. ఇప్పటికే దుక్కులు దున్ని విత్తనాలను నాటేందుకు వర్షం కోసం ఎదురుచూస్తున్న రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విత్తనాలు, ఎరువులను కొనుగోలు చేసిన రైతులు సాగుకు సన్నద్ధమవుతున్నారు. ఓ మోస్తరు వర్షం మాత్రమే కురిసింది కాబట్టి ఇప్పుడే ఎవరూ విత్తనాలను నాటవద్దని జిల్లా వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. భూమిలో సరిపోను పదునుంటేనే విత్తనాలు నాటాలని, సరైన పదును లేనట్లయితే మొలకెత్తిన విత్తనాలు కూడా ఎండిపోయే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. ప్రధానంగా 60 నుంచి 70 మి.మీ వర్షపాతం నమోదైన తర్వాతనే విత్తనాలను నాటితే నాటిన ప్రతీ విత్తనం మొలకెత్తే అవకాశముంటుందని పేర్కొంటున్నారు. మరోవైపు తొందరపడి మోస్తరు వర్షానికే విత్తనాలను నాటవద్దని జిల్లా వ్యవసాయాధికారులు ఊరూరా రైతులకు అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టారు. జిల్లాలో వానకాలం సీజన్‌లో 5.89 లక్షల ఎకరాల్లో ఆయా పంటలు సాగవుతాయని వ్యవసాయాధికారులు అంచనా వేశారు. సరిపోను ఎరువులు, విత్తనాలను కూడా అందుబాటులో ఉంచారు. జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు 11.2 మి.మీ వర్షపాతం నమోదైంది.



### నకిలీ విత్తనాలతో నష్టపోకుండా చర్యలు

నకిలీ విత్తనాలపై జిల్లా యంత్రాంగం గట్టి నిఘా పెట్టింది. ఏ ఒక్క రైతు కూడా నకిలీ విత్తనాల బారిన పడకుండా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. ప్రతి ఏటా నకిలీ విత్తనాల బారిన పడి ఎంతో కొంత మంది రైతులు నష్టపోతున్న దృష్ట్యా ఈ ఏడాది ఏ ఒక్క రైతూ నష్టపోవద్దని పక్కా నిఘా పెట్టినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రతి మండలానికి ఒక టాస్క్‌ఫోర్స్ బృందాన్ని నియమించారు. మండల వ్యవసాయాధికారితోపాటు తహసీల్దార్, ఎస్ఐలతో ప్రత్యేక టీంలను ఏర్పాటు చేయగా, ఎప్పటికప్పుడు తనిఖీలు చేపడుతున్నారు.

నకిలీ విత్తనాలపై జిల్లా రైతాంగానికి కూడా జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రత్యేకంగా విస్తృతంగా తనిఖీలు చేపట్టి, అన్ని దుకాణాల్లోనూ ప్రతిరోజూ తనిఖీలు చేస్తూ నకిలీ విత్తనాలకు పూర్తిగా చెక్ పెట్టేలా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. జిల్లా టాస్క్‌ఫోర్స్ తనిఖీల్లో భాగంగా ఇటీవల జిల్లాలో 6.7 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకొని, నిందితులను రిమాండ్ చేశారు.

### తొందరపడొద్దు

జిల్లా రైతులెవరూ తొందరపడి ఇప్పుడే విత్తనాలను వేయొద్దు. నేలలో సరిపోను తేమ శాతం వచ్చిన తర్వాతనే విత్తనాలను నాటాలి. మరో ఒకట్రెండు మంచి వానలు కురిసిన అనంతరమే విత్తనాలను నాటాలి. ఒకవేళ ఇప్పుడే విత్తనాలను నాటితే విత్తనాలు మొలకెత్తవు. మళ్లీ విత్తనాలను నాటాల్సిన పరిస్థితి వస్తుంది. ఈ సీజన్‌లో సాగు చేసే పంటలకు సరిపడా ఎరువులు, విత్తనాలను జిల్లాలో అందుబాటులో ఉంచాం.

# ఈ నెలాఖరులో కరీంనగర్ నూతన కలెక్టరేట్

**సీఎం చేతుల మీదుగా ప్రారంభం**

**మంత్రి పొన్నం ప్రభాకర్**

**కరీంనగర్ :** కరీంనగర్ జిల్లా ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నూతన కలెక్టరేట్ భవనాన్ని ఈ నెలాఖరులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా మున్సిపల్ శాఖకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు శాతవాహన విశ్వవిద్యాలయంలో చేపట్టిన అభివృద్ధి పనులను కూడా ప్రారంభించనున్నట్లు తెలిపారు. గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్మితమైన నూతన కలెక్టరేట్ భవనాన్ని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి పరిశీలించిన మంత్రి, భవనంలోని వివిధ విభాగాలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ నూతన కలెక్టరేట్ జిల్లా అభివృద్ధికి పరిపాలనా కేంద్ర బిందువుగా నిలుస్తుందని పేర్కొన్నారు. గతంలో ప్రారంభమైన కలెక్టరేట్ నిర్మాణ పనులు వివిధ కారణాలతో పూర్తికాక నిలిచిపోయాయని, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రత్యేక చొరవ తీసుకుని మిగిలిన పనులను వేగవంతం చేసి పూర్తిచేయించారని మంత్రి తెలిపారు. ప్రభుత్వం సహకారంతో అన్ని ఆధునిక సౌకర్యాలు, సాంకేతిక వసతులు, పౌరులకు అనుకూలమైన సేవా వ్యవస్థతో కూడిన కలెక్టరేట్‌ను సిద్ధం చేసినట్లు చెప్పారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించడంతో పాటు జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారని వెల్లడించారు. కలెక్టరేట్ ప్రారంభం అనంతరం జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలను ఒకే ప్రాంగణంలోకి తీసుకువచ్చి ప్రజలకు మరింత సులభంగా సేవలు అందించేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. సుడా ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రాంగణంలో విస్తృత స్థాయిలో గ్రీనరీ, ల్యాండ్‌స్కేపింగ్ అభివృద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. పర్యావరణ హిత వాతావరణం, విశాలమైన కార్యాలయాలు, ప్రజలకు అందుబాటులో ఉండే సేవా వ్యవస్థతో ఈ కలెక్టరేట్ రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన ప్రభుత్వ కార్యాలయ సముదాయంగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం




అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరవేయడంలో నూతన కలెక్టరేట్ కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి పేర్కొన్నారు. కరీంనగర్‌ను రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. జిల్లాను పరిశ్రమలు, పర్యాటకం, విద్య, వైద్య రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సహచర మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల సహకారంతో కరీంనగర్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. శాతవాహన విశ్వవిద్యాలయం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, లా కాలేజీ, ఫార్మసీ కాలేజీ ఏర్పాటు ద్వారా ఉన్నత విద్యా అవకాశాలు విస్తరించాయని చెప్పారు. గతంలో నిలిచిపోయిన విద్యా అభివృద్ధి కార్యక్రమాలకు కొత్త ఊపునిస్తూ మరిన్ని కోర్సులు, సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలో కరీంనగర్‌ను హెల్త్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మెడికల్ కాలేజీని టీచింగ్ హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేసినట్లు తెలిపారు. నూతన కలెక్టరేట్ ప్రాంగణంలోని హెలిప్యాడ్‌ను కూడా త్వరలో వినియోగంలోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. మానేరు రివర్‌ఫ్రంట్ రెండో దశ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని, డంప్‌యార్డు తరలింపునకు కేంద్ర ప్రభుత్వ సహకారం కోరినట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలన్నీ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ డి. శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, ఆర్టీఏ సభ్యుడు పడాల రాహుల్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సన్న, ఆర్డీవో షర్మిల, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి క్వీన్ మళ్లీ తప్పించుకుంది...

**హైదరాబాద్ :** తెలంగాణలో డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, అమ్మకాలపై ఉక్కుపాదం మోపేందుకు ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేసిన రేవంత్ రెడ్డి సర్కార్.. భారీ ఆపరేషన్లు చేపడుతోంది. ఈ క్రమంలోనే ఈగల్ ఫోర్స్ ఏర్పాటైనప్పటి నుంచి ఎన్నో డ్రగ్స్ ముఠాలు, గంజాయి ముఠాల ఆట కట్టించింది. ఈ క్రమంలోనే నీతూ బాయి అనే లేడీ డాన్, గంజాయి క్వీన్ మాత్రం ఎప్పటికప్పుడు పోలీసులకు సవాల్ విసురుతూనే ఉంది. గతంలో కొన్నిసార్లు పోలీసుల నుంచి తప్పించుకు పారిపోయిన నీతూబాయి.. తాజాగా మరోసారి ఈగల్ ఫోర్స్ పంజా నుంచి తప్పించుకోవడం తీవ్ర దుమారం రేపుతోంది. గంజాయి విక్రయాలు జరుగుతున్నాయని పక్కా సమాచారంతో దాడులు చేసిన ఈగల్ ఫోర్స్‌కు భారీ మొత్తంలో ఐటీ ఉద్యోగులు చిక్కగా.. నీతూబాయి పరారైనట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ కోర్ ఐటీ ప్రాంతమైన నానక్‌రాంగూడలో గంజాయి విక్రయాలు, వినియోగాలపై ఈగల్ ఫోర్స్ భారీ ఆపరేషన్ చేపట్టింది. డ్రగ్ డాన్ నీతూబాయిని పట్టుకోవడమే లక్ష్యంగా ఈగల్ ఫోర్స్ చేపట్టిన ఈ ఆపరేషన్‌లో ఆమె తప్పించుకుంది. ఈగల్ ఫోర్స్ వస్తుందన్న సమాచారం అందుకున్న నీతూబాయి.. అక్కడి నుంచి పరారైనట్లు తెలుస్తోంది. అయినప్పటికీ ఆమెను పట్టుకోవడం కోసం నానక్‌రాంగూడలో ఈగల్ ఫోర్స్ అణువణువూ గాలింపు చేపట్టింది. ఐటీ ఉద్యోగులు అత్యధికంగా ఉండే నానక్‌రాంగూడ ప్రాంతంలో నీతూబాయి.. భారీ ఎత్తున గంజాయి విక్రయాలు కొనసాగిస్తున్నట్లు ఈ తనిఖీల్లో వెల్లడైంది. గంజాయి కొనుగోలు చేసేందుకు భారీ మొత్తంలో ఐటీ ఉద్యోగులు.. నానక్‌రాంగూడలోని నీతూబాయి ఇంటి ముందు క్యూ కట్టినట్లు ఈగల్ ఫోర్స్ వెల్లడించింది. ఈ క్రమంలోనే ఒక గంట వ్యవధిలోనే ఏకంగా 50 మంది ఐటీ ఉద్యోగులను పట్టుకున్నట్లు తెలిపింది.

## రోడ్డు విస్తారణ పనులను పరిశీలించిన మంత్రి పొన్నం

**హుస్నాబాద్ :** హుస్నాబాద్ నుండి కరీంనగర్ వెళ్లే కొత్తపల్లి రాజీవ్ రహదారి వరకు నిర్మితమవుతున్న ఫోర్ లేన్ రోడ్డు విస్తరణ పనులను మంత్రి పరిశీలించారు. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ పోల్స్ తొలగించి వాటి స్థానం లో నిర్మిస్తున్న విద్యుత్ టవర్స్ పనులను



పరిశీలించి విద్యుత్ తీగల స్తంభాల తొలగింపు పై సిబ్బంది తో మాట్లాడి పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. తరువాత రహదారి విస్తరణ లో భాగంగా కొండాపూర్ గ్రామ శివారుల్లో నిర్మితమవుతున్న కల్వర్టులను పరిశీలించారు. రోడ్డు విస్తరణ లో పెండింగ్ లో ఉన్న కల్వర్టులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. హుస్నాబాద్ నుండి కొత్తపల్లి వరకు నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం ప్యాకేజీ 1,2 కింద 163.20 కోట్లు మంజూరు చేసింది .కొత్తపల్లి నుండి సందరగిరి 10 కిమీ రోడ్డు విస్తరణకు ప్యాకేజీ -1 కింద 86 కోట్లు మంజూరు చేసింది. సుదరగిరి నుండి హుస్నాబాద్ కి ప్యాకేజీ 2 కింద 77.20 కోట్లు మంజూరు చేసిందని వెల్లడించారు.

## మల్కాజిగిరిలో మహిళ హత్య కేసు ఛేదన

**గంటల్లోనే ప్రధాన నిందితుడి అరెస్ట్**

**పిస్టల్, తూటాలు, కత్తులు స్వాధీనం**

మల్కాజిగిరి : మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో సంచలనం సృష్టించిన మహిళ హత్య కేసును పోలీసులు గంటల వ్యవధిలోనే ఛేదించారు. కేసులో ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేసి, హత్యకు ఉపయోగించిన దేశీయ తయారీ పిస్టల్, సజీవ తూటాలు, కత్తులు తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మల్కాజిగిరి పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నెం. 479/2026 కేసు వివరాలను పోలీసులు వెల్లడించారు. మృతురాలు ధమరా నిశారాణి (35) కాగా, ప్రధాన నిందితుడు ఆమె భర్త ధమరా అరుణ్ కుమార్ (48). అతడు రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తున్నాడు. మరో నిందితుడు హర్దిందర్ సింగ్ అలియాస్ హర్భజన్ సింగ్ పరారీలో ఉండగా, మిర్ ముజమ్మిల్ అలీ ఖాన్ (23) పాత్రపై కూడా పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. దాంపత్య విభేదాలే హత్యకు కారణం పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం, అరుణ్ కుమార్ మొదట నిశారాణి అక్కను వివాహం చేసుకున్నాడు. అనంతరం నిశారాణిని వివాహం చేసుకున్నాడు. గత కొంతకాలంగా భార్య నిశారాణి ప్రవర్తనపై అనుమానాలు పెంచుకున్న అరుణ్ కుమార్ తరచూ ఆమెను శారీరకంగా, మానసికంగా వేధించేవాడు. ఈ వేధింపుల కారణంగా నిశారాణి పలుమార్లు మెదక్ జిల్లా నర్సాపూర్‌లోని తన బంధువుల వద్ద ఆశ్రయం పొందినట్లు పోలీసులు తెలిపారు. ఇటీవల దాంపత్య కలహాలు మరింత తీవ్రరూపం దాల్చడంతో, జూన్ 10న సాయంత్రం సుమారు 4:30 గంటల సమయంలో మారుతి నగర్‌లోని తన నివాసంలోనే నిశారాణిపై తుపాకీతో కాల్పులు జరిపినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనలో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది.

### గతంలోనూ తుపాకీ కేసులో నిందితుడు

అరుణ్ కుమార్ గతంలో అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నెం.134/2026లో అక్రమ తుపాకీ కలిగి ఉన్న కేసులో నిందితుడిగా ఉన్నట్లు విచారణలో తేలింది. ఆ కేసులో జ్యుడీషియల్ కస్టడీ అనంతరం విడుదలై తిరిగి ఇంటికి వచ్చిన తర్వాత కుటుంబ కలహాలు మరింత పెరిగినట్లు పోలీసులు గుర్తించారు.

### గంటల్లోనే ఛేదించిన పోలీసులు

హత్య జరిగిన వెంటనే మల్కాజిగిరి పోలీసులు సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీలు, ఇతర కీలక సమాచారాన్ని విశ్లేషించి ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. ఈ క్రమంలో జూన్ 11న ఉదయం మౌలాలి రైల్వే స్టేషన్ సమీపంలో ప్రధాన నిందితుడు అరుణ్ కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న వస్తువులు,ఒక దేశీయ తయారీ పిస్టల్,మూడు సజీవ తూటాలు ఉన్న మ్యాగజైన్,ఒక స్టెయిన్‌లెస్ స్టీల్ బటన్ నైఫ్,రెండు స్టెయిన్‌లెస్ స్టీల్ కత్తులు,ఒక సర్జికల్ బ్లేడ్,ఒక మారుతి బలెనో కారు,ఒక బజాజ్ చేతక్ స్కూటర్ స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఆధ్వర్యంలో, జాయింట్ కమిషనర్ సి. శ్రీధర్, అదనపు డీసీపీ రామ్ కుమార్, ఏసీపీ వి. యాదగిరి రెడ్డి, ఇన్‌స్పెక్టర్ బి. సత్యనారాయణ, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ సి. శ్రీను, ఏఎస్ఐ బి. సుబ్బరాజు, హెడ్ కానిస్టేబుల్ బి. శ్రీనివాస్, పీసీలు ఎస్. యెల్లా స్వామి, ఎం. షానూర్ బాబు తదితరుల ప్రత్యేక బృందం సమన్వయంతో కేసును ఛేదించింది. కేసును వేగంగా ఛేదించిన పోలీసు సిబ్బందిని కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు. కుటుంబ హింస, బెదిరింపులు, అక్రమ ఆయుధాల వినియోగం వంటి ఘటనలను వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా డయల్ 100 / 112కు తెలియజేయాలని మల్కాజిగిరి పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కుటుంబ వివాదాలను నిర్లక్ష్యం చేస్తే ప్రాణనష్టం, ఆస్తి నష్టం వంటి తీవ్ర పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు. అక్రమ తుపాకులు, ప్రాణాంతక ఆయుధాలను కలిగి ఉండటం, రవాణా చేయడం, వినియోగించడం వంటి చర్యలపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. ప్రజలు తమ పరిసరాల్లో జరిగే అనుమానాస్పద కార్యకలాపాలు, అక్రమ ఆయుధాల సమాచారం, నేర చరిత్ర కలిగిన వ్యక్తుల కదలికల గురించి పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల,

**హైదరాబాద్ :** తెలంగాణలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు వచ్చేశాయి. గురువారం (జూన్ 11న) ఉదయం ఇంటర్ సప్లిమెంటరీ ఎగ్జామ్స్ రిజల్ట్స్ విడుదలయ్యాయి. ఫస్టియర్, సెకండియర్ సంబంధించిన సాధారణ (జనరల్), ఒకేషనల్ కోర్సుల ఫలితాలను తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసింది. ఇటీవల జరిగిన సప్లిమెంటరీ, ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 3.80 లక్షల మంది ఇంటర్ విద్యార్థులు హాజరయ్యారు. ఇంటర్ బోర్డు ఈ ఫలితాలను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోనే విడుదల చేసింది. పరీక్షలు రాసిన విద్యార్థులు బోర్డు అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించి ఫలితాలు చెక్ చేసుకోవాలని సూచించారు. తమ హాల్ టికెట్ నంబర్‌ను నమోదు చేసి విద్యార్థులు ఫలితాలు చెక్ చేసుకోవాలి. మార్కుల షీట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. తెలంగాణ ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 13వ తేదీన ప్రారంభమై 28న ముగిశాయి. అయితే కాలేజీలలో ప్రవేశాలు, విద్యార్థుల భవిష్యత్ దృష్టిలో ఉంచుకుని రిజల్ట్స్ త్వరగా విడుదల చేశారు.

## కలెక్టరేట్ ముందు ఏఐవైఎఫ్ ధర్నా

**మేడ్చల్ :** కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాలని అదే విధంగా రాష్ట్రంలోని అన్ని శాఖలపై శ్వేత పత్రం విడుదల చేయాలని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ విధానాలను రద్దు చేసి శాశ్వత ఉద్యోగాల ద్వారా యువతకు భరోసా కల్పించాలని అదే విధంగా ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలుచేయాలని ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ౦ఎజఈ నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు...

## నాచారంలో బీజేపీ నేతల ప్రత్యేక పూజలు

**మేడ్చల్:** నరేంద్ర మోదీ భారతదేశంలో అత్యధిక కాలం 4,399 రోజులు నిరంతరాయంగా ఎన్నికైన ప్రధానమంత్రిగా చారిత్రక రికార్డు సృష్టించడంతో దేశం మరింత అభివృద్ధి చెందాలని కాంక్షిస్తూ నాచారం లో బీజేపీ నేతలు స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రవి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజలకు సిర్పూర్ ఖాగజ్ నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ ముఖ్య అతిథిగా హాజరైన ప్రత్యేక పూజలు నిర్వహించి మోదీ దీర్ఘాయుష్ తో జీవించాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా పాల్వాయి హరీష్, రవి నాయక్ మాట్లాడుతూ మోదీ దేశానికి నిరంతరం సేవలు అందించాలని మరియు 'వికసిత భారత్' ఆశయం నెరవేరాలని ప్రార్థించారు. ప్రపంచం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో, మోదీ నాయకత్వంలో దేశానికి స్థిరమైన పాలన లభించడం గర్వకారణమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. దేశంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై అత్యధిక కాలం పనిచేసిన ప్రధానమంత్రిగా మోదీ ఒక సరికొత్త మైలురాయిని చేరుకున్నారని వారు కొనియాడారు...

## రెండు లారీలు ఢీ..

## డ్రైవర్ సజీవ దహనం

**నిర్మల్ :** నిర్మల్ మండలం మేడిపల్లి గ్రామం వద్ద నేషనల్ హైవే 44 పై బుధవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ టైరు పంచర్ కావడంతో రోడ్డుపైన ఆగింది. ఆగి ఉన్న లారీని హైదరాబాద్ కు జొన్నల లోడు తీసుకుని వెళుతున్న మరో లారి ఢీకొంది. ప్రమాదంలో జొన్నల లోడ్డుతో వెళ్తున్న లారీలోమంటలు చిలరేగాయి. లారీ డ్రైవర్ ఆదిలాబాద్ జిల్లా సోనాల మండల కేంద్రానికి చెందిన జవారి సింగ్ సజీవ దహనం అయ్యాడు. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటన స్థలికి చేరుకుని మంటలను అదుపు చేసారు. లారీలు ఢీకొన్న ప్రమాదాన్ని చూస్తూ పక్కనుంచి అదిలాబాద్ వైపు వెళ్తూ ఎదురుగా వస్తున్న లారీని ఇన్నోవా ఢీకొంది. కారు, డ్రైవర్ కాళ్లు విరిగాయి. భాధితుడిని జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. .





## మెగా హీరోల దూకుడు.. మూడు సినిమాలతో 900 కోట్ల బిజినెస్

తెలుగు సినీ పరిశ్రమలో ప్రస్తుతం మెగా హీరోల హవా కొనసాగుతోంది. వరుస విజయాలతో బాక్సాఫీస్‌ను షేక్ చేస్తూ మెగా ఫ్యామిలీ హీరోలు మరోసారి తమ స్టార్ పవర్‌ను నిరూపిస్తున్నారు. ముఖ్యంగా పవన్ కళ్యాణ్, చిరంజీవి, రామ్ చరణ్ నటించిన తాజా చిత్రాలు భారీ వసూళ్లు నమోదు చేయడంతో మెగా అభిమానులు సంబరాల్లో మునిగిపోయారు. ఒక్కో హీరో ఒక్కో స్టైల్‌లో ప్రేక్షకులను అలరిస్తూ, రూ.300 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించడం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. 2025లో విడుదలైన ఓజీ ద్వారా పవన్ కళ్యాణ్ అభిమానులకు సరికొత్త అనుభూతిని అందించారు. స్టైలిష్ యాక్షన్ అవతార్‌లో కనిపించిన పవన్, తన స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.తెలుగు వార్తలు సినిమాలోని యాక్షన్ ఎపిసోడ్స్, పవన్ లుక్, డైలాగ్స్ అభిమానుల్లో భారీ క్రేజ్‌ను తీసుకువచ్చాయి. విడుదల అనంతరం ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి పవన్ కెరీర్‌లో అత్యంత విజయవంతమైన చిత్రాల్లో ఒకటిగా నిలిచింది.ఇక మెగాస్టార్ చిరంజీవి నటించిన మన శంకర వరప్రసాద్ గారు సంక్రాంతి బరిలో విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకుంది. 70 ఏళ్ల వయసులోనూ తన ఫిట్‌నెస్, ఎనర్జీ, కామెడీ టైమింగ్‌తో చిరంజీవి మరోసారి ప్రేక్షకులను మెప్పించారు. కొత్త లుక్‌తో తెరపై కనిపించిన ఆయనకు అభిమానుల నుంచి విశేష స్పందన లభించింది. కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ చిత్రం కూడా రూ.300 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించి సంక్రాంతి సీజన్‌లో భారీ విజయంగా నిలిచింది. ఇక ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న చిత్రం పెద్ది. దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కించిన ఈ స్పోర్ట్స్ ఎమోషనల్ డ్రామాలో రామ్ చరణ్ తన కెరీర్‌లోనే అత్యంత భావోద్వేగభరితమైన పాత్రల్లో ఒకటి పోషించారు. సినిమాలో చరణ్ నటన, పాత్ర కోసం చేసిన కష్టం ప్రేక్షకులను ఆకట్టుకుంది. భావోద్వేగ సన్నివేశాల్లో ఆయన ప్రదర్శనకు మంచి ప్రశంసలు లభిస్తున్నాయి. ఇప్పటికే రూ.300 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించిన ఈ చిత్రం, త్వరలోనే రూ.400 కోట్ల మార్క్‌ను అందుకునే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మొత్తంగా పవన్ కళ్యాణ్ 'ఓజీ', చిరంజీవి 'మన శంకర వరప్రసాద్ గారు', రామ్ చరణ్ 'పెద్ది' చిత్రాలు కలిసి రూ.900 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు నమోదు చేసినట్లు సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఇటీవల కాలంలో టాలీవుడ్ ఎదుర్కొంటున్న సవాళ్ల మధ్య ఈ భారీ విజయాలు పరిశ్రమకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చాయని ట్రేడ్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ప్రభాస్‌తో ధురంధర్ దర్శకుడు ఆదిత్య ధర్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, పాన్ ఇండియా దర్శకుడు ఆదిత్య ధర్ కలయికపై వార్తలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. సోషల్ మీడియాలో ఈ కాంబినేషన్ గురించి ప్రచారం జోరుగా సాగుతోంది. కానీ ఇందులో ఎలాంటి వాస్తవం లేదు. వాళ్లిద్దరూ కలిశారనేది నిజం. కొన్ని ఐడియాస్ షేర్ చేసుకున్నారనేది కూడా నిజం. కానీ ఈ కాంబినేషన్ పై ఎలాంటి కన్ ఫర్మేషన్ లేదు. ఇదే విషయాన్ని పరిశ్రమ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రభాస్ ప్రస్తుతం వరుసగా పాన్ ఇండియా చిత్రాలతో బిజీగా ఉన్నాడు. ఓవైపు దర్శకుడు సందీప్ వంగాతో స్పిరిట్ షూటింగ్ జరుగుతోంది. మరోవైపు ఫౌజీ సెట్స్ పై ఉంది. వాటితో పాటు కల్కి-2 సినిమా పనులు కూడా కొనసాగుతున్నాయి. అనంతరం సలార్-2 కూడా లైన్‌లో ఉంది. ఇలాంటి బిజీ షెడ్యూల్ మధ్య ప్రభాస్ మరో కొత్త ప్రాజెక్ట్‌కు కాల్షీట్లు కేటాయించే పరిస్థితి లేదు. ఇక ఆదిత్య ధర్ విషయానికి వస్తే.. ఆయనకు ఇప్పటికే జియోతో మరో చిత్రానికి కమిట్‌మెంట్ ఉంది. జీ స్టూడియోస్ కూడా ఆయనతో కొత్త ప్రాజెక్ట్ కోసం ప్రయత్నాలు చేస్తోంది. తాజాగా ఓటీటీలో విడుదలైన ధురంధర్-2 (ది రివెంజ్) రికార్డ్ వ్యూస్ తో దూసుకుపోతోంది. రణ్వీర్ సింగ్ హీరోగా వచ్చిన ఈ ఫ్రాంచైజీ ఆల్ టైమ్ హిట్స్ లో ఒకటిగా నిలిచింది. అందువల్ల ప్రభాస్ -- ఆదిత్య ధర్ కాంబినేషన్ పై ప్రస్తుతానికి ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. వీళ్ల మధ్య ఎలాంటి కథా చర్చలు జరగలేదు. కానీ కొన్ని నిర్మాణ సంస్థలు మాత్రం వీళ్లను కలిపే ప్రయత్నం చేస్తున్నాయన్నది మాత్రం నిజం.



## సూర్య '50'వ సినిమా టాలీవుడ్ డైరెక్టర్‌తోనేనా? హాట్ టాపిక్‌గా ఆ క్రేజీ కాంబినేషన్!


కోలీవుడ్ వర్గాల్లో ఇప్పుడు ఒక ఆసక్తికరమైన వార్త హల్‌చల్ చేస్తోంది. వైవిధ్యభరితమైన పాత్రలతో దేశవ్యాప్తంగా భారీ క్రేజ్ సంపాదించుకున్న స్టార్ హీరో సూర్య ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా గడుపుతున్నారు. ఇటీవలే 'కరుప్పు' చిత్రంతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకోవడమే కాకుండా, తన నటనతో విమర్శకుల ప్రశంసలు సైతం దక్కించుకుని మంచి జోష్‌లో ఉన్నారు సూర్య. ఈ ఉత్సాహంతోనే ఆయన తన తదుపరి చిత్రాలను శరవేగంగా పూర్తి చేసే పనిలో పడ్డారు. ప్రస్తుతం ఆయన టాలెంటెడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వంలో తన 46వ చిత్రమైన 'విశ్వనాథ్ అండ్ సన్స్' షూటింగ్‌ను ముగించుకుని, విడుదలకు సిద్ధం చేస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని ఈ ఏడాది ఆగస్టు 14వ తేదీన ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ చేసేందుకు చిత్రబృందం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ సినిమా విడుదలైన వెంటనే సూర్య ఏమాత్రం గ్యాప్ తీసుకోకుండా తన 47వ ప్రాజెక్టును పట్టాలెక్కించబోతున్నాడు. క్రేజీ డైరెక్టర్ జీతూ మాధవన్ దర్శకత్వంలో 'సూర్య 47' సినిమా తెరకెక్కనుంది. ఈ చిత్రంతో పాటు సూర్య ఫ్యూచర్ లైనప్‌లో టాలెంటెడ్ డైరెక్టర్లు పా రంజిత్, టి.జె.జ్ఞానవేల్ వంటి ప్రముఖ దర్శకులు కూడా లైన్‌లో ఉన్నారు. వీరితో చేయబోయే సినిమాలు కూడా విభిన్నమైన జోనర్లలో ఉండబోతున్నాయని సమాచారం. అయితే వీటన్నింటికంటే ముఖ్యంగా ప్రస్తుతం ఇండస్ట్రీ వర్గాల్లో సూర్య కెరీర్‌కు సంబంధించిన ఒక ల్యాండ్‌మార్క్ మూవీ గురించిన చర్చ చాలా బలంగా నడుస్తోంది. సూర్య సినీ ప్రస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన, మైల్‌స్టోన్ లాంటి 50వ చిత్రాన్ని (ాబతీఅఖు 50) టాలీవుడ్ టాప్ కమర్షియల్ మాస్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కించబోతున్నారనే టాక్ ఫిలిం నగర్ సర్కిల్స్‌లో జోరుగా వినిపిస్తోంది. అనిల్ రావిపూడి చెప్పిన ఒక వినూత్నమైన కమర్షియల్ లైన్ సూర్యకు విపరీతంగా నచ్చిందని, అందుకనే ఈ మైల్‌స్టోన్ ప్రాజెక్ట్‌ను ఆయనకు అప్పగించే ఆలోచనలో సూర్య ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రేజీ కాంబినేషన్‌కు సంబంధించిన చర్చలు ఇప్పటికే ముగింపు దశకు చేరుకున్నాయని, అన్ని కుదిరితే త్వరలోనే ఈ ల్యాండ్‌మార్క్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.




## నాని 'ది ప్యారడైజ్' షూటింగ్ ఆలస్యం.. రెండు పార్టులుగా ప్లాన్ చేస్తున్నారా?

టాలీవుడ్ స్టార్ నటుడు నాని హీరోగా, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందుతున్న అత్యంత ప్రతిష్టాత్మకమైన భారీ చిత్రం 'ది ప్యారడైజ్'. వీరిద్దరి కాంబినేషన్‌లో గతంలో వచ్చిన బ్లాక్‌బస్టర్ హిట్ 'దసరా' తర్వాత వస్తున్న సినిమా కావడంతో, ఈ ప్రాజెక్ట్‌పై ప్రకటన వచ్చిన మొదటి రోజు నుంచే అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ఈ చిత్రంలో నాని సరసన కయాదు లోహర్ కథానాయికగా నటిస్తోంది. అయితే, ప్రస్తుతం ఈ సినిమా చుట్టూ ఫిలిం నగర్ సర్కిల్స్‌లో ఒక ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. సినిమా షూటింగ్ ఊహించిన దానికంటే ఎక్కువగా ఆలస్యం అవుతుండడం, మరోవైపు సినిమాపై ఉన్న హైప్ క్రమంగా తగ్గే ప్రమాదం ఉందనే ఆందోళన అభిమానుల్లో వ్యక్తమవుతుండడమే దీనికి ప్రధాన కారణం. సాధారణంగా నాని సినిమాలు చాలా వేగంగా, పక్కా ప్లానింగ్‌తో పూర్తవుతుంటాయి. కానీ, 'ది ప్యారడైజ్' విషయంలో మాత్రం కథ వేరేలా కనిపిస్తోంది. అనుకున్న సమయానికి సినిమా పూర్తి కాకపోవడం నాని అభిమానులను సైతం తీవ్ర ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఎందుకంటే, ఈ ప్రాజెక్ట్ ప్రారంభమైనప్పటి నుండి నాని గానీ, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల గానీ, లేదా ఈ చిత్రంలోని ఇతర ముఖ్య నటీనటులు గానీ మరే ఇతర కొత్త సినిమాకూ కమిట్ అవ్వలేదు. అందరూ పూర్తిగా ఈ ఒక్క సినిమాపైనే తమ దృష్టిని కేంద్రీకరించారు. అయినప్పటికీ, గత కొన్ని నెలలుగా నిరంతరాయంగా షూటింగ్ జరుగుతున్నా, ఇంకా దాదాపు రెండు నెలలకు పైగానే టాకీ పార్ట్ మరియు మేజర్ యాక్షన్ షెడ్యూల్స్ బ్యాలన్స్ ఉన్నాయనే సరికొత్త రూమర్స్ ఇండస్ట్రీలో బలంగా వినిపిస్తున్నాయి. ఈ సుదీర్ఘమైన షూటింగ్ షెడ్యూల్స్ వెనుక ఉన్న అసలు కారణాలపై ఇప్పుడు సరికొత్త ఊహాగానాలు మొదలయ్యాయి. ఇన్ని రోజులుగా చిత్రీకరణ జరుపుకుంటుందంటే, 'ది ప్యారడైజ్' చిత్రాన్ని ఒకేసారి రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## మొదటి వారంలోనే రూ.345 కోట్లు.. రూ. 400 కోట్ల దిశగా రామ్ చరణ్ 'పెద్ది'




రామ్ చరణ్ కథానాయకుడిగా నటించిన మోస్ట్ అవేటెడ్ మూవీ 'పెద్ది' ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. 'ఉప్పెన' ఫేమ్ దర్శకుడు బుచ్చిబాబు సానా అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన ఈ ఎమోషనల్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా, గత వారం భారీ అంచనాల మధ్య థియేటర్లలోకి వచ్చింది. విడుదలకు ముందు నుంచే ఈ సినిమాపై ఉన్న క్రేజ్ కారణంగా, బుధవారం సాయంత్రం ప్రదర్శించిన పెయిడ్ ప్రీమియర్స్ నుంచే ఈ చిత్రానికి ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. మొదటి షో నుంచే పాజిటివ్ టాక్, బ్లాక్ బస్టర్ రివ్యూస్ సొంతం చేసుకోవడంతో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి ఓపెనింగ్స్‌ను నమోదు చేసింది. ఆ అద్భుతమైన ఊపును అలాగే కొనసాగిస్తూ.. ఇప్పుడు ఈ చిత్రం విజయవంతంగా మొదటి వారం రన్‌ను పూర్తి చేసుకుని థియేటర్ల దగ్గర రియల్ ఛాంపియన్‌గా నిలిచింది. ఇక కలెక్షన్ల విషయానికి వస్తే, 'పెద్ది' కేవలం మొదటి వారంలోనే ప్రపంచవ్యాప్తంగా ఏకంగా రూ. 345 కోట్ల రూపాయల గ్రాస్ వసూళ్లను సాధించి సరికొత్త సెన్సేషన్ క్రియేట్ చేసింది. రామ్ చరణ్ కెరీర్‌లోనే సోలో హీరోగా ఇది బిగ్గెస్ట్ గ్రాసర్‌గా నిలిచింది. 'ఆర్‌ఆర్‌ఆర్' వంటి మల్టీస్టారర్ చిత్రం తర్వాత చరణ్ సత్తాను ఒంటరిగా బాక్సాఫీస్ వద్ద నిరూపించిన చిత్రమిదేనని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం ఈ సినిమా ఎక్కడా తగ్గకుండా చాలా వేగంగా 400 కోట్ల మార్కు వైపు దూసుకుపోతోంది. లాంగ్ రన్‌లో ఈ చిత్రం ఇంకెన్ని వందల కోట్ల క్లబ్‌లో చేరుతుందో, ఎక్కడ ల్యాండ్ అవుతుందో చూడాలని ఇండస్ట్రీ వర్గాలు ఎంతో ఆసక్తిగా గమనిస్తున్నాయి. ఈ చిత్రంలో రామ్ చరణ్ పవర్‌ఫుల్ పర్ఫార్మెన్స్‌కు తోడు, ఆయన సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటించి తన నటనతో, గ్లామర్‌తో ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. అలాగే సీనియర్ నటుడు జగపతి బాబు, కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ తమదైన సాలిడ్ మరియు వైవిధ్యమైన పాత్రల్లో నటించి సినిమాకు మరింత బలాన్ని చేకూర్చారు. ఈ ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామాకు ఆస్కార్ అవార్డ్ విన్నర్ ఏఆర్ రెహమాన్ అందించిన అద్భుతమైన సంగీతం మరియు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ (దీ+వీ) సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. అత్యంత భారీ బడ్జెట్‌తో, ఎక్కడా రాజీ పడకుండా వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మించారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వచ్చిన ఈ చిత్రం చరణ్ కెరీర్‌లో వన్ ఆఫ్ ది బెస్ట్ మైల్‌స్టోన్‌గా నిలిచిపోవడం ఖాయంగా కనిపిస్తోంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967